TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY
మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు
- ఎడిటర్ డెస్క్ - 8490617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 90 శుక్రవారం, ఏప్రిల్ 24, 2026 , పేజీలు - 08 వెల : 4/-

# ఆర్టీసీ సమ్మెపై స్పందించిన రేవంత్ రెడ్డి

## భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కార్మిక సంఘాలతో చర్చలు

**హైదరాబాద్ :** ఆర్టీసీ సమ్మెపై కార్మికులతో మాట్లాడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రుల బృందం కార్మిక సంఘాలతో చర్చలు జరపనుంది. ప్రస్తుతం సచివాలయంలో జరుగుతున్న కేబినెట్ సమావేశంలో సమ్మెపై ప్రధానంగా చర్చ జరిగింది. సానుకూ లంగానే ఉన్నాం : నర్సంపేట, నల్గొండ ఘటనల నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకో వద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదని కార్మికుల సమస్య లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో దృష్టి పెట్టిందని సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు ఆర్టీసీ కార్మిక సంఘాలను పిలిచి మాట్లాడాలని ఆదేశించారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒంటికి నిప్పంటించుకున్న డ్రైవర్ : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె రెండోరోజు కొనసాగుతోంది. పలుచోట్ల ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సమ్మె ఉద్రిక్తంగా మారింది. ఇవాళ రెండోచోట్ల ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న కోలా శంకర్ గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు.



టీజీఎస్?ఆర్టీసీని రాష్ట్రం ప్రభుత్వంలో విలీనం చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ నర్సంపేట బస్టాండ్ ఎదుట ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డాడు.తీవ్రంగా గాయపడిన కోలా శంకర్ గౌడ్‌ను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంత రం డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. 80 % కాలిన గాయాలతో డ్రైవర్ పరిస్థితి విషమ ంగా ఉందని డాక్టర్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్య శారద, సీపీ సన్‌ప్రీత్ సింగ్‌లు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకున్నారు.నల్గొండ లో మరో ఘటన : మరోవైపు నల్గొండలో కూడా ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఉద్రిక్తంగా మారింది. మిర్యాలగూడ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న వెంకన్న నల్గొండ డిపో వద్ద ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, తోటి ఆర్టీసీ కార్మికులు ఆయన్ను రక్షించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు

# బీజేపీ పూర్తి మద్దతు



**హైదరాబాద్, ఏప్రిల్ 23:** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుస్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు.ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుఫున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధిలో

# మరో మైలురాయి

**- క్లీన్ ఎనర్జీ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన**

**అనకాపల్లి జిల్లా :** ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.5,400 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించనున్న 'క్లీన్ ఎనర్జీ' ప్లాంట్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లా త్వరలోనే దేశంలోనే నంబర్ వన్ జిల్లాగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఏ కొత్త పెట్టుబడులు వచ్చినా అనకాపల్లి జిల్లాకే ప్రాధాన్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.అనకాపల్లి జిల్లాను మరో 'రంగారెడ్డి జిల్లా'గా తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గతంలో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న రంగారెడ్డి జిల్లా ఇప్పుడు దేశంలోనే అత్యంత ధనిక జిల్లాగా ఎలా మారిందో, అనకాపల్లి కూడా అదే బాధ్యతతో అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. ఈ కొత్త క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,100 మంది యువతకు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊతాన్నిస్తుందని వెల్లడించారు.రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ రంగంలో సరికొత్త లక్ష్యాలతో ముందుకు సాగుతోందని సీఎం వివరించారు. కేంద్ర ప్రభు త్వం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా పెట్టుకుంటే, ఆంధ్రప్రదేశ్ ఒక్కటే 160 గిగావాట్ల ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకుందని చెప్పారు. ఇప్పటికే 90 గిగావాట్ల ఉత్పత్తికి అనుమతులు ఇచ్చామని, దీనివల్ల రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రావడమే కాకుండా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాంబిల్లిలో తయారయ్యే సోలార్ ఉత్పత్తుల వల్ల విదేశాల నుంచి



దిగుమతి చేసుకునే అవసరం తప్పుతుందని ఆయన అన్నారు.రవాణా రంగంలో కూడా విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 1,050 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని, వీటి కోసం వెయ్యికి పైగా ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్యను 5 వేలకు పెంచుతామని, భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులన్నీ ఎలక్ట్రిక్ బస్సులుగా మారుతాయని ఆయన వివరించారు. ప్రగతితో ఆంధ్రప్రదేశ్ పర్యావరణహిత అభివృద్ధిలో దేశానికే దిక్సూచిగా మారుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో నిప్పుల కొలిమి.. 42 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ :** ఆ జిల్లాల ప్రజలు జాగ్రత్త!తెలంగాణ రాష్ట్రంలో భానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. గత కొద్దిరోజులుగా ఎండలు మండిపోతుం డటంతో జనం విలవి లలాడుతున్నారు. ఉదయం 8 గంటలకే సూర్యుడు సెగలు గక్కుతుండటంతో, బయటకు వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 42 డిగ్రీల మార్కును దాటేశాయి. గాలిలో తేమ తగ్గిపోయి ఉక్కపోత పెరగడంతో సామాన్యులు, ముఖ్యంగా ఆఫీసులకు వెళ్లేవారు మరియు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## దేశ ప్రజలకు ఇంధన, ఎరువుల భద్రతను కల్పించడంలో బీజేపీ

# డబుల్ 'ఎఫ్' గ్రేడ్ సాధించింది.

**న్యూ ఢిల్లీ :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ ంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. దేశ ప్రజలకు ఇంధన, ఎరువుల భద్రతను కల్పించడంలో మోదీ సర్కార్ విఫలమైందని ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన నాటకాల ద్వారా ఈ వైఫల్యం నుంచి ప్రజల దృష్టి మళ్లించ డానికి ప్రయత్నిం చిందని విమర్శించారు. భారతదేశ ఇంధన ఉత్పత్తి తగ్గిపోయిందని, దిగుమతుల వైవిధ్యీ కరణ విఫలమైందని దుయ్యబట్టారు. అదే సమ యంలో హర్మూజ్ జలసంధిలో భార త జెండాలు ఉన్న 14 నౌకలు చిక్కుకు పోయాయని తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ పెట్టారు."ప్రధాని మోదీ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చే కునేందుకు డీలిమిటేషన్ డ్రామాను ఆడింది. కానీ దేశ ప్రజలు ఈ నాటకాన్ని గ్రహించారు. దేశ ప్రజలకు ఇంధనం, ఎరువుల భద్రతను కల్పించడంలో బీజేపీ డబుల్ 'ఎఫ్' గ్రేడ్ సాధించింది. భారత్ ఇంధన ఉత్పత్తి తగ్గింది. దిగుమతుల వైవి ధ్యీకరణ విఫలమైంది.



హర్మూజ్ జలసంధిలో మన నౌకలు సురక్షిత మార్గాన్ని పొందలేక పోతున్నాయి. భారత జెండా ఉన్న 14 నౌకలు 54 రోజులుగా అక్కడే చిక్కుకుపోయాయి. 2025-26లో వరుసగా 11వ ఏడాది కూడా దేశ ముడిచమురు ఉత్పత్తి పడిపోతూనే ఉంది. మోదీ సర్కార్ అధికారంలో వచ్చినప్పటి (2014-15) నుంచి మొత్తం దేశ ముడిచమురు ఉత్పత్తి దాదాపు 22శాతం పడిపోయింది. అదే సమయంలో గ్యాస్ ఉత్పత్తి దాదాపు 40 శాతం క్షీణించింది. 2011-12లో గ్యాస్ ఉత్పత్తి 47,555 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ (ఎంఎంఎస్‌సీఎం) ఉండగా, అది 2020-21 నాటికి కేవలం 28,672 ఎంఎంఎస్‌సీఎంకు పడిపోయింది.

## కాళేశ్వరం తీర్పుపై సుప్రీంకోర్టుకు

# తెలంగాణ సర్కార్



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్‌కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రా యపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

## బ్యాంకులు 'జీరో మ్యూల్ అకౌంట్స్'

# లక్ష్యంగా పనిచేయాలి



**హైదరాబాద్, ఏప్రిల్ 23:** హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ గురువారం పలు బ్యాంకుల సీనియర్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నగరంలోని 45 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు చెందిన 75 మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. కస్టమర్ల భద్రతకు బ్యాంకు అధికారులు పెద్దపీట వేయాలని సజ్జనార్ కోరారు. కస్టమర్లు సైబర్ నేరాల బారిన పడకుండా చూడాలన్నారు. బ్యాంకులు 'జీరో మ్యూల్ అకౌంట్స్' లక్ష్యంగా పనిచేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు.సమావేశంలో సజ్జనార్ మాట్లాడుతూ.. 'బ్యాంకు బ్రాంచ్‌లు కొత్త ఖాతాలు తెరిచే టార్గెట్లపై కాకుండా.. పౌరుల భద్రత, సంస్థాగత సమగ్రతపై దృష్టి పెట్టాలి. దీనికోసం 'ట్విన్-ఛాలెంజ్' విధానాన్ని ప్రవేశపెట్టాలి. 'జీరో సైబర్ క్రైమ్ బాధితులు', 'జీరో మ్యూల్ అకౌంట్లు' అనే అంశాలను బ్రాంచ్‌ల పనితీరుకు కొలమానంగా తీసుకోవాలి. ఖాతాల సంఖ్యను పనితీరుకు ప్రామాణికంగా చూడొద్దు. మోసపూరిత ఖాతాలు తెరవడంలో పాలుపంచుకున్న కేవైసీ వెరిఫైయర్లపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. అలాంటి ఉద్యోగులను బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం నుంచే బ్లాక్‌లిస్ట్ చేయాలి' అని అన్నారు.ఆర్బీఐ గవర్నర్‌కు లేఖమ్యూల్ ఖాతాలపై ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు సజ్జనార్ లేఖ రాశారు. ఆ లేఖలో.. దేశంలో పెరుగుతున్న సైబర్ మోసాలకు కారణం బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్న లోపాలేనని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరగాలని అన్నారు. వందల కేసుల్లో సైబర్ నేరస్థులకు బ్యాంకు అధికారులే సహకరిస్తున్నట్లు తేలిందన్నారు.

# బెంగాల్‌లో గెలుపు మాదే.. మే 4న స్వీట్లు పంచుతాం



**బెంగాల్ :** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు తమదేనని ప్రధాని నరేంద్రమోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడగా తాము స్వీట్లు పంచుతామని చెప్పారు. బెంగాల్ లో రెండు విడతల ఎన్నికల పోలింగ్లో భాగంగా ఇవాళ తొలి విడత పోలింగ్ జరుగుతోంది. ఈ నెల 29న రెండో విడత పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో రెండో విడత పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రధాని ప్రచారం చేస్తున్నారు. ఇవాళ నదియా జిల్లా లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు.ఈ సందర్భంగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీపై ప్రధాని తీవ్ర విమర్శలు గుప్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ భారీగా జరిగిన ప్రాంతాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని అన్నారు. ఈసారి భారీగా పోలింగ్ జరుగుతున్నదని, బీజేపీ గెలుపు ఖాయమని చెప్పారు. మే 4న బీజేపీ చరిత్ర సృష్టించనుందని అన్నారు. ఆ తర్వాత రాష్ట్రమంతటా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందామని సభకు వచ్చిన జనాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మమతా బెనర్జీని ఓటర్లు సాగనంపబోతున్నారని అన్నారు.మే 4న ఎన్నికల ఫలితాల తర్వాత స్వీట్లతోపాటు ఝాల్‌ముడి కూడా పంచుతామని ప్రధాని అన్నారు. ఇటీవల బెంగాల్‌లో నేను ఝాల్‌ముడి తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాగా తొలి విడత ఎన్నికల పోలింగ్‌లో ఓటింగ్ భారీగా నమోదవుతోంది. ఉదయం 11 గంటలకే పోలింగ్ 45 శాతం దాటింది. కాగా ఈసారి ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడంకీలకమైన పరిణామమని ప్రధాని అన్నారు.

## రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి -- ప్రత్యేక డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలిఫరూఖ్ నగర్ తహసీల్దార్ నాగయ్య, వ్యవసాయాధికారి నిశాంత్ కుమార్



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 23:**ఫరూఖ్ నగర్ మండలంలో భూమి కలిగిన రైతులందరూ తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఫరూఖ్ నగర్ తహసీల్దార్ నాగయ్య తెలిపారు. రైతులు రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ ఐడి నంబరు పొందాలని ఆయన సూచించారు. మండల వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్, ఎంపీడీఓ బన్సీలాల్ సంబంధిత అధికారులు మీసేవ కోఆర్డినేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు. భవిష్యత్తులో రైతు భరోసా, రైతు బీమా, పీఎం కిసాన్  ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి రైతు రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుందని తెలిపారు. అలాగే ప్రత్తి, వరి కొనుగోలు, పంట రుణాలు మరియు ఇతర వ్యవసాయ సేవలకు రైతు రిజిస్ట్రేషన్ కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని నేరుగా పొందవచ్చని తెలిపారు. పంట కొనుగోలు, పంట రుణాల మంజూరు మరియు ఇతర వ్యవసాయ సేవలను సులభంగా పొందేందుకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.రైతు రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, భూమి పట్టా పాసుబుక్ మరియు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.రైతులు తమ గ్రామ పరిధిలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓవద్ద లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఏప్రిల్ 22 నుండి ఏప్రిల్ 30 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతున్నందున, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ నాగయ్య విజ్ఞప్తి చేశారు. సమావేశం లో ఏ ఈ ఓ లు, జీపీఓ లు, మీసేవ కోఆర్డినేటర్ లు పాల్గొనడం జరిగింది.

### లక్షలాది ఎకరాలకు సాగునీటిని అందిస్తున్న కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాలను మానుకోవాలి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిసి ఘోష్ నివేదిక తప్పు అనే విషయం హైకోర్టు తీర్పుతో వెల్లడి అయింది ఇప్పటికైనా ప్రభుత్వం కేసీఆర్, హరీష్ రావులను బదులాం చేయడం మానుకోవాలని సూచన




**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 23:**తెలంగాణ రాష్ట్రంలోని రైతంగాన్నే ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో అప్పటి సీఎం కేసీఆర్ 94 వేల కోట్ల నిధులతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. పిసి ఘోష్ నివేదికపై  హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ నేతల తీరులో మార్పు రావాలని, ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు పనులను పూర్తిచేసిన కేసీఆర్, హరీష్ రావులను బదులాం చేయాలని ఉద్దేశంతో కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలు గమనించారని, హైకోర్టు తీర్పుతోనైనా నేతల ఆలోచనలు మార్పు రావాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై  బ్యారేజీలు, భారీ కెనాల్స్, మినీ కాలువలు ఎన్నో ఉన్నాయని, వాటికి అవసరమయ్యే సబ్‌స్టేషన్లు, మోటార్లు వంటి మౌలిక వసతులను కల్పించారని గుర్తు చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ లోని కేవలం రెండు పిల్లర్లుకు పగుళ్ల వస్తే ప్రాజెక్టు మొత్తం  కూలిపోయింది అనే రీతిలో ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ తీరును ప్రపంచ దేశాలు సైతం అభినందించాయని, సాగునీటి నిపుణులు సైతం ప్రశంసంచారని  పేర్కొన్నారు. నేడు లక్షలాది ఎకరాలకు నీళ్లలో అందిస్తున్న ప్రాజెక్టుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయాలకు పాల్పడడం సరికాదని, ఇప్పటికైనా కాళేశ్వరం ద్వారా పూర్తిస్థాయిలో నీళ్లు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఏటూరునాగారముకు కొత్తగా వచ్చిన ఐటీడీఏ అధికారి ఏపీవో నాగోరావుకి సన్మానం



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిగా ఇటీవల బదిలీ ద్వారా నూతనంగా వచ్చిన కొమరం నాగోరావుని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ కుర్సం రవి  మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం తాడ్వాయి మండలం, మ్యూజియం మరియు ఊరట్టం గ్రామపంచాయతీల సమస్యలు ఏపీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## వరుసకి అన్న లైంగిక బెదిరింపులతో మైనర్ బాలిక మృత్యువాత




- **ప్రేమ పేరుతో మోసం... బెదిరింపులతో విషాదాంతం.**

**నమస్తే భారత్ కురవి ఏప్రిల్ 23:** కురవి మండలంలో మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు కురవి ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపారు. కురవి ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14-04-2026న ఒక మైనర్ బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి అనంతరం చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, ఆమె 18-04-2026న చికిత్స పొందుతూ మృతి చెందింది. మరణానికి ముందు ఇచ్చిన వాంగ్మూలంలో బానోత్ కిరణ్ అనే వ్యక్తి కారణమని బాలిక పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు బాలికకు బంధువే అయినప్పటికీ, మారుపేర్లతో ఇన్‌స్టాగ్రామ్ ఐడి ద్వారా పరిచయం పెంచుకుని తను మల్లా రెడ్డి కాలేజీ విద్యార్థి అని నమ్మించి ప్రేమ పేరుతో ఆమెను వంచించినట్లు తేలింది కానీ ఇప్పటికే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్న విషయం దాచిపెట్టినట్లు మరియు నిందితుడు వరుసకు అన్న అవుతాడు అని తెలుసుకున్న తరువాత బాలిక నిందితుడు ని దూరం పెట్టేందుకు ప్రయత్నించగా,  నిందితుడు తన దగ్గర ఉన్న కాల్ రికార్డింగ్స్ బయటపెడతానని, పరువు తీస్తానని బెదిరించిగా ఒత్తిడిని తట్టుకోలేక బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి మృతి చెందినట్లు  పేర్కొన్నారు. అదేవిధంగా, నిందితుడు గతంలో కూడా తాను లాయర్ అని చెప్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి సంబంధించి ఫోక్సు కేసు లో  శిక్ష పడ్డ నిందుతుడుకి హైకోర్టు లో బెయిల్ ఇప్పిస్తా అని నిందితుడి తండ్రి నుండి సుమారు 12 లక్షలు రూపాయలు కూడా తీసుకున్నట్లు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి సంబంధించి గోల్డ్ చైన్ స్నాచింగ్ కేసులో నిందుతుడి ప్రమేయం ఉన్నట్లు తేలినది.  ప్రస్తుతం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు, కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు కురవి ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపారు.

## "కన్ను కొట్టు -- మస్టర్ పట్టు...!"




- **ఉపాధి హామీ పథకంలో డిజిటల్ మోసాలు,ఫేక్ ఎంట్రీలు.**
- **కొత్త పద్ధతులతో పెరుగుతున్న అవినీతి ఆరోపణలు.**

**తుగ్గలి ఏప్రిల్ 23 (నమస్తే భరత్):**-తుగ్గలి మండలంలో ఉపాధి హామీ పథకం అమలుపై కొత్త అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.గ్రామీణ  పేదలకు  ఉపాధి కల్పించాల్సిన ఈ పథకం,కొందరి చేతుల్లో అక్రమాలకు మార్గంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ముఖ్యంగా మస్టర్ రోల్స్ నమోదు, హాజరు వివరాలు, డిజిటల్ రికార్డుల వినియోగంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గ్రామాల్లో పని చేయని వ్యక్తుల పేర్లు కూడా మస్టర్ రోల్స్ లో కనిపిస్తున్నాయనే ఆరోపణలు ప్రజల వైపు నుండి ఎక్కువగా వినిపిస్తున్నాయి.

ఇతర రాష్ట్రాల్లో లేదా పట్టణాల్లో ఉన్న వ్యక్తుల పేర్లు హాజరు పట్టికల్లో నమోదు చేసి,నిధులు మళ్లిస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో చర్చకు దారి తీస్తున్నాయి.కొన్ని చోట్ల నిజంగా పని చేసిన కూలీలకు సరైన గుర్తింపు లేకుండా, రికార్డుల్లో వేరే వివరాలు నమోదు అవుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

డిజిటల్ వ్యవస్థలు పెరిగిన తర్వాత కూడా పారదర్శకత రాకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోందని  పలువురు మేధావులు తెలియజేసున్నారు.

జిపిఎస్  ఫోటోలు,మస్టర్  వివరాలు,  హాజరు సమయాలు,చెల్లింపుల రికార్డులు ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉంటేనే నిజాలు బయట పడతాయని స్థానిక ప్రజలు అంటున్నారు.

ఉపాధి హామీ పథకం పేదల జీవనోపాధి కోసం ఉద్దేశించినదే కాని,అక్రమాలకు  వేదిక  కాకూడదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

తుగ్గలి మండలంలో నమోదైన పనులపై సమగ్ర విచారణ చేపట్టి, నిజంగా పని చేసిన కూలీలకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తిమ్మాపూర్ పీహెచ్‌సీలో సిబ్బంది నిర్లక్ష్యం




- **రోగులకు ఇబ్బందులు**
- **సమయం పాలన పాటించని సిబ్బందికి వత్తాసు**
- **10 దాటినా పత్తాలేని వైద్యధికారి, ల్యాబ్ టెక్నీషయన్**
- **ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**దుబ్బాక, నమస్తే భారత్ :** సిద్దిపేట జిల్లా తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యాధికారి, ల్యాబ్ టెక్నీషియన్ సహా ఇతర సిబ్బ ంది సమయపాలన పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, సిబ్బంది తమ ఇష్టానుసారంగా ఆలస్యంగా రావడం, ముందు గానే వెళ్లిపోవడం జరుగుతోందని తెలుస్తోంది.ఆసుపత్రికి వచ్చే రోగుల యోగక్షేమాలు పట్టించుకోవడంలో సిబ్బంది విఫలమవుతు న్నారని విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ము ఖ్యంగా "ఆరోగ్య లక్ష్మి" కార్యక్రమం జరిగే ప్ర తి మంగళవారం మాత్రమే ఆసుపత్రి రద్దీగా కనిపిస్తుండగా, మిగతా రోజుల్లో సేవలు సక్రమంగా అందడం లేదని రోగులు చెబుతున్నారు. దీంతో చికిత్స కోసం ప్రైవేట్ ఆర్‌ఎంపీలను ఆశ్రయించడం లేదా సిద్దిపేటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల ఈ పీహెచ్‌సీలో పని చేస్తున్న మెడికల్ ఆఫీసర్ డిప్యుటేషన్‌పై వేరే ప్రాంతానికి వెళ్లడంతో ఆసుపత్రిలో వైద్య సేవలు దాదాపు నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ హైమావతి ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా వెంటనే స్పందించారు. డీఎంహెచ్‌ఓతో ఫోన్‌లో మాట్లాడి, ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన సంబంధిత ఉద్యోగిని తిరిగి విధుల్లో చేరేలా చేసి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించిన సందర్భం కూడా ఉంది. అయితే, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకున్నప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. పైగా, ఒక విభాగంలో పని చేసే ఉద్యోగి సమయపాలన పాటించని సిబ్బందిని మందలించాల్సింది పోయి వారికి వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుని, తిమ్మాపూర్ పీహెచ్‌సీలో వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్ డా. షేక్ చంద్ పాషా TPCC పదవికి రాజీనామా చేసిన తర్వాత కూడా NRI సంక్షేమం, రాజ్యాంగ విలువలు మరియు భారత యువత పట్ల తన కట్టుబాటును పునరుద్ఘాటించారు



Dr. Bhimrao Ambedkar (Grandson of Bharat Ratna Baba Saheb Dr. Bhimrao Ambedkar)

సామాజిక సేవా రంగంలో మరియు NRI సంక్షేమంలో ఒక ప్రేరణాత్మక మరియు ముఖ్యమైన పరిణామంగా, ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్ డా. షేక్ చంద్ పాషా తన ప్రజాసేవ, రాజ్యాంగ విలువలు మరియు దేశవ్యాప్తంగా యువ శక్తి అభివృద్ధిపై తన అచంచల నిబద్ధతను మరొక్కసారి స్పష్టం చేశారు. NRI TPCC సెల్ కన్వీనర్ పదవికి రాజీనామా చేసిన తర్వాత కూడా, NRIలు, విదేశీ ఉద్యోగులు మరియు భారత యువత సంక్షేమం కోసం తన సేవలను మరింత బలంగా కొనసాగిస్తానని ఆయన తెలిపారు. 2025 ఏప్రిల్ 20న మహారాష్ట్రలోని బారామతి (పుణే)లో జరిగిన కార్యక్రమాన్ని గుర్తు చేసుకుంటూ, ఆ వేడుక తన సామాజిక సేవా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మలుపుగా నిలిచిందని డా. షేక్ చంద్ పాషా పేర్కొన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన గౌరవనీయ సామాజిక నాయకులు, మేధావులు మరియు ప్రముఖుల సమక్షంలో జరిగిన ఆ కార్యక్రమం సామాజిక సంక్షేమం, ఐక్యత మరియు ప్రజాసేవకు అంకితం చేయబడిన అద్భుత సమావేశంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో హాన్. అమ్రపాలి కొకారే జోటెన్నావర్, హాన్. భగవాన్ కొలేకర్ మరియు ప్రొఫెసర్ రఘువీర్ పటాస్కర్ ఉన్నారు. వీరి ప్రోత్సాహం మరియు ప్రశంసలు డా. షేక్ చంద్ పాషా దేశవ్యాప్తంగా తన సేవలను విస్తరించడానికి మరింత ప్రేరణనిచ్చాయి. గల్ఫ్ బాధితులు, NRI కార్మికులు మరియు విదేశీ భారతీయుల కోసం ఆయన చేసిన రెండు దశాబ్దాల సేవను ఈ సందర్భంగా అందరూ ప్రశంసించారు. ఈ వేడుకలో డా. చందర్ కళా సింగ్ (గాయకుడు మరియు శూన్యాసే శిఖర్ ఫౌండేషన్ చైర్మన్), డా. సుధీర్ తారే (వరల్డ్ పీస్ ఆర్గనైజేషన్ సభ్యుడు), డా. భీమ్రావ్ అంబేద్కర్ గారి మనవడు, మరియు డా. వెంకట సాయి చెల్లసాని (రచయిత, విద్యావేత్త, సామాజిక సంస్కర్త, పర్యావరణవే త్త) వంటి ప్రముఖులు కూడా పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు. వీరి ప్రోత్సాహం ఈ ఉద్యమానికి మరింత బలం చేకూర్చింది. డా. వెంకట సాయి చెల్లసాని గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో విద్య, సామాజిక సంస్కరణలు మరియు పర్యావరణ అవగాహన కార్యక్రమాలలో కలిసి పనిచేస్తానని డా. షేక్ చంద్ పాషా తెలిపారు. ప్రొఫెసర్ అప్పా సాహెబ్ కాగే గారు కూడా ఈ కార్యక్ర మంలో ముఖ్య పాత్ర పోషించి, సామాజిక నాయకులను కలిపి NRI సమస్యలపై చర్చలకు వేదిక కల్పించారు. విదేశాలలో భారతీయులు ఎదుర్కొనే సమస్యలు, ఉద్యోగ మోసాలు, చట్టపరమైన అవగాహన లోపం మరియు సహాయ వ్యవస్థల అవసరం వంటి అంశాలు చర్చించబడ్డాయి. డా. షేక్ చంద్ పాషా మాట్లాడు తూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన NRI TPCC సెల్ కన్వీనర్ పదవికి రాజీనామా చేసినప్పటికీ, తనకు పార్టీ సిద్ధాంతాలపై, ప్రజా స్వామ్య విలువలపై మరియు భారత రాజ్యాం గంపై నిబద్ధత కొనసాగుతుందని తెలిపారు. పదవి నుండి తప్పుకోవడం అనేది సేవ నుండి తప్పుకోవడం కాదని ఆయన స్పష్టం చేశారు. తన నిర్ణయం రాజకీయ పరిమితులను దాటి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయాలనే సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. NRI కార్మికులు, విదేశీ ఉద్యోగులు, విద్యార్థులు మరియు విదేశాలలో ఇబ్బందులు ఎదుర్కొనే భారతీయులకు సహాయం చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్‌గా, సమిష్టి నాయ కత్వం మరియు సమగ్ర అభివృద్ధిపై తన విశ్వా సాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఒకే నాయకుడు లేదా సంస్థను అనుసరించకుండా, దేశవ్యాప్తం గా సమాన అభిప్రాయం ఉన్న వ్యక్తులు, సంస్థ లతో కలిసి పనిచేస్తానని తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది భారతీయ యువత ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్తున్నప్పటికీ, ఉద్యోగ మోసాలు, దోపిడీ, చట్టపరమైన సమస్యలు మరియు సహాయం లేమి వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి బాధితులకు సహాయం చేయడం తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. NRI విద్యార్థులు, విదేశీ ఉద్యోగులు మరియు వలస సమస్యలతో బాధపడుతున్న కుటుంబాల కోసం కూడా పని చేస్తానని ఆయన ప్రకటించారు. చట్టపరమైన సహాయం, అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ మరియు విధాన పరమైన చర్చలు ద్వారా భారతీయుల రక్షణ కోసం కృషి చేస్తా నని చెప్పారు. భవిష్యత్తులో హాన్. అమ్రపాలి కొకారే జోటెన్నావర్, హాన్. భగవాన్ కొలేకర్, ప్రొ ఫెసర్ రఘువీర్ పటాస్కర్, డా. చందర్ కళా సి ంగ్, డా. సుధీర్ తారే, డా. భీమ్రావ్ అంబేద్కర్, డా. వెంకట సాయి చెల్లసాని, ప్రొఫెసర్ అప్పా సాహెబ్ కాగే తదితర ప్రముఖులతో కలిసి పని చేస్తానని తెలిపారు. తన భవిష్యత్ లక్ష్యాలు యువత శక్తివృద్ధి, NRI విద్యా సహాయం, వి దేశీ ఉద్యోగుల సంక్షేమం, పర్యావరణ అవగా హన మరియు బాధితులకు చట్టపరమైన సహా యం మీద కేంద్రీకృతమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించి బల మైన జాతీయ నెట్‌వర్క్ నిర్మిస్తానని ఆయన తెలి పారు. భారత రాజ్యాంగం పరిధిలో పనిచేస్తూ సమానత్వం, న్యాయం మరియు గౌరవం వంటి విలువలను కాపాడుతానని ఆయన పునరుద్ఘాటించారు. విదేశాలకు వెళ్లే ముందు యువత సరైన నిర్ణయాలు తీసుకునేలా అవగాహన కల్పించడం తన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమం ఐక్యత, నిబద్ధత మరియు సేవ అనే బలమైన సందేశంతో ముగిసింది. తన ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమిష్టి కృషితో NRI సమస్యలను పరిష్కరించవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త ఉత్సాహం మరియు సానుకూల దృష్టితో, భారత యువత మరియు NRI సమాజానికి వాణిగా నిలుస్తానని డా. షేక్ చంద్ పాషా మరోసారి హామీ ఇచ్చారు.

సమగ్ర, బలమైన మరియు సా మాజిక బాధ్యత గల భారత దేశాన్ని నిర్మించ డం ఆయన లక్ష్యంగా తెలిపారు. డా. షేక్ చంద్ పాషాఇంటర్నేషనల్ సోషల్ వర్కర్.

### రాష్ట్రంలో వెలుమ రెడ్ల పార్టీలకు దళిత బహుజన వర్గాలు చరమ గీతం పాడాలి తెలంగాణ రాష్ట్రం కోసం దళిత బహుజన వర్గాలు తమ ప్రాణాలను త్యాగం చేసి రాష్ట్రాన్ని సాదించు కున్నారు త్యాగాలు మెజార్టీ ప్రజలైన దళిత బహుజన వర్గాలవి భోగాలు మాత్రం అగ్రకులాలవిగా మారిపోయాయి



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** ధనిక రాష్ట్రాన్ని వివిధ ప్రాజెక్టులు పథకాల పేరుతో దోపిడీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దివాలా తీయించారు పేదవారికి కూడు గుడ్డ గూడు కరువై పోతున్నాయి పాలకులు మాత్రం AC గదులకు పరిమితం అయ్యారు అంతే కాకుండా మేడి గడ్డ పరిశీలన పేరుతో ఒకరు జగిత్యాల సభ పేరుతో ఒకరు పేద ప్రజల పాలిట శాపంగా మారారు ఆ సభలకు పెట్టిన కోట్ల రూపాయలు ఎవడి అబ్బ సొమ్మని భావించారు ఒకరు 20 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఇంకొకరు 22 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు ఇది ప్రజలను దోపిడీ చేసిన రూపాయలే కదా  నిజంగా మీరు బలప్రదర్శనకు తలపడితే  మీసామాజిక కులాలను బహిరంగ సభలకు పిలుచు కొండి  అప్పుడు మీబలం ఎంతో మీకులం ఎంతో ప్రజలకు అర్థమౌతుంది దళిత బహుజన వర్గాలను సభలకు పిలిచి ఇది మాబలం మాసత్తా అంటూ బుజాలు ఏగ రేయడం మానేయండి  అగ్రకులాల పార్టీలను ప్రజలు నమ్మే రోజులు పోతున్నాయి  అని గమనించండి రాబోయే కాలం బహుజనులదే రాజ్యం కూడా దళిత బహుజన మైనార్టీ వర్గాలదే  అని దేవా నాయక్ జ్యోస్యం తెలిపారు.

### తాడ్వాయి మండలంమేడారంలో పగిడిద్ద రాజు,గోవింద రాజుల భవనాలలో పారిశుధ్య పనులను మరియు మట్టి పోపించిన మేడారం సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్**
రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల ప్రకారం,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న సూచనల ప్రకారం తేది: 23.04.2026 గురువారం మేడారం సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న  గోవిందరాజు,పగిడిద్ద రాజుల భవనాలలో పారిశుధ్య పనులు చేపించి, భవనాల మధ్యలో లోతైన ప్రాంతంలో మట్టిని పోపించా రు అదేవిధంగా మేడారం గుడి ప్రాంగణంలో సర్పంచ్  దగ్గర ఉండి నీటిగా  చేయించారు.

**మేడారం సర్పంచ్‌పీరీల భారతి - వెంకన్న**

# నూతన జంటను ఆశీర్వదించిన పదో తరగతి.మిత్రులు



**నమస్తే భారత్ :-** దంతాలపల్లి తమతో పాటు పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన మిత్రుని వి వాహ వేడుకకు సహచర మిత్రులు హాజరై ఆశీ ర్వదించారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్యాల నరస య్య--ఏలేంద్ర దంపతుల కుమారుడు విద్యా సాగర్ వివాహం మహబూబాబాద్ జిల్లా దం తాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామా నికి చెందిన సెగ్గెం యాకయ్య - సునీత కుమార్తె చందనతో జరిగింది. వివాహ వేడుక కు హాజరైన విద్యాసాగర్ బాల్య మిత్రులు నూ తన దంపతు లను ఆశీర్వదించారు. వందేళ్లు పిల్లాపాపలతో, ఆయురారోగ్యాలతో ఆనందం గా జీవితం గడపాలని కోరారు. మద్దిరాల గ్రామంలో ఉన్నత పాఠశాల మిత్రులు తన వి వాహానికి హాజరై ఆశీర్వదించడం పట్ల వరుడు విద్యాసాగర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో భాష బోయిన అనిల్. గంగుల వెంక టేష్. ఉయ్యాలా వరుణ్. జంపాల సాయి కిరణ్. కొణతం మహేందర్. రాంపాక రాబురావ్. గుం డగాని. పవన్ కొండా నరేష్. నలమాస . వెంక టేష్. బోలగా ని. ఉపేందర్. అంకట్టి మధు. కు ంచం. మధు. మార్తా శివకుమార్. వంగూరి మ హేష్. భాష బోయిన. ఉమేష్. కొణతం. మ ధు. భాషబోయి న. కార్తీక్. కసనబోయిన. వే ణు. చిలువెరు. సా గర్. రాజు. తదితరులు పా ల్గొన్నారు.

# సిరీస్ బంగ్లా వశం.. మూడో వన్డేలో కివీస్ ఓటమి



**ఛత్తోగ్రమ్ :** సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరి గిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను బంగ్లాదేశ్ 2–1తో దక్కించుకుంది. తొలి వన్డేలో ఓడిన ప్పటికీ రెండో మ్యాచ్‌లో పుంజుకున్న ఆ జ ట్టు.. గురువారం సిరీస్ విజేతను నిర్ణయించే ందుకు జరిగిన మూడో పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తాచాటి 55 రన్స్ తేడాతో ప్రత్య ర్థిని చిత్తుచేసింది.

మొదట బ్యాటింగ్ చేస్తూ నజ్ముల్ హోసేన్ శాంతో (105) శతకానికి తోడు లిటన్ దాస్ (76) రాణించడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికె ట్లు నష్టపోయి 265 పరుగులు చేసింది.

లక్ష్య ఛేదనలో 24 ఓవర్లకు 107/3తో మెరు గ్గానే కనిపించిన కివీస్..

ముస్తాఫిజుర్ (5/43) పేస్‌కు కుదేలై 44.5 ఓవర్లలో 210 పరుగులకే కుప్పకూలింది. డీన్ ఫాక్స్ క్రాఫ్ట్ (75), నిక్ కెల్లీ (59) పోరాట ం సరిపోలేదు.

# ఇన్ఫీలో 20 వేల ఉద్యోగాలు



**●2026-27లో ఫ్రెషర్లను నియమించుకోనున్న సంస్థ**

**●నాలుగో త్రైమాసికంలో రూ.8,501 కోట్ల లాభం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫో సిస్ అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో సంస్థ రూ. 8,501 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించి న రూ. 7,033 కోట్ల లాభంతో పోలిస్తే 20.8 శాతం వృద్ధిని కనబరిచినట్టు సంస్థ వెల్లడించి ంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 13.4 శాతం ఎగబాకి రూ. 46,402 కోట్లకు చేరుకున్నట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. కిందటేడాది ఇదే త్రైమాసిక ంలో సంస్థ రూ. 40,925 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20 వేల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకోబో తున్నట్టు ప్రకటించింది. ఈ నియామకాలను క్యాంపస్, ఇతర యూనివర్సిటీల నుంచి చేప ట్టనున్నట్టు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ అధికా రి జయేశ్ సంఘరాజ్కా తెలిపారు. మరోవైపు, గతేడాది నాలుగో త్రైమాసికంలో 8,400 మ ంది సిబ్బంది సంస్థ నుంచి వైదొలుగుడంతో మొత్తం సంఖ్య 3,28,594కి పడిపోయారు. గత త్రైమాసికంలో ఉద్యోగుల వలసలు 12.6 శాతానికి పెరిగాయి. అంతక్రితం ఏడాది ఇది 12.3 శాతంగా ఉన్నది.

**ఈ ఏడాది వృద్ధి 3.5 శాతం లోపే**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం లో వృద్ధి 1.5 శాతం నుంచి 3.5 శాతం లోపు ఉంటుందని గైడెన్స్‌లో వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఆర్థిక సేవలు, యుటిలిటీ, ఏఐ ఆధారిత సేవల కు డిమాండ్ ఉంటుందని కంపెనీ భావిస్తున్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాల్లో రాణించాం.

14.9 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్లనే 3.1 శా తం వృద్ధి సాధ్యమైంది. నూతన టెక్నాలజీ ఏఐ పటిష్ఠతను, అలాగే భారీ పరివర్తనాత్మక అవకా శాలు మార్కెట్ వృద్ధికి దోహదం చేశాయి. ఆరు విభా గాలకు ఏఐ సర్వీసులను విస్తరించడం కలిసొ చ్చింది.-- సలీల్ పరేఖ్, ఇన్ఫోసిస్ సీఈ వో, ఎండీ

**●2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1,78,650 కోట్ల ఆదాయంపై రూ.29,440 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసుకున్నది.**

**●నాలుగో త్రైమాసికంలో 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నది. గతేడాది మొత్తానికి 14.9 బిలియన్ డాలర్ల విలువైన డీల్స్ కుదిరాయి.**

**●లైఫ్‌సైన్సెస్ 11.6 శాతం, కమ్యూనికేషన్ 9 శాతం, ఎనర్జీ, యుటిలిటీస్, రిసోర్సెస్, సర్వీసెస్ విభాగాలు 6.7 శాతం, ఆర్థిక సేవలు 2.9 శాతం వృద్ధిని కనబరిచాయి.**

**●గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను ప్రతిషేరుకూ రూ.25 డివిడెండ్‌ను చెల్లించనున్నది.**

# ఆజాద్ మరో ఇంజినీరింగ్ యూనిట్



**●ప్రారంభించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ) :** తెలం గాణను కేవలం తయారీ కేంద్రంగా కాకుండా 'గ్లోబల్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ సెంటర్'గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు ఎ స్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మ ంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గు రువారం సిద్దిపేట జిల్లా ములుగు మండల ం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ లోని 'ఆజాద్–సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అ ండ్ ఇన్నోవేషన్ సెంటర్'లో బేకర్ హ్యూస్ కోసం ప్రత్యేకంగా 7,600 చదరపు మీటర్ల వి స్తీర్ణంలో ఏర్పాటు చేసిన తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మ ంత్రి మాట్లాడుతూ.. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమ య్యేలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరిశ్రమల కో సం ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పారులను అభి వృద్ధి చేస్తున్నామన్నారు. బేకర్ హ్యూస్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ 'మేక్ ఇన్ ఇండియా' ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌ను ఎ ంచుకోవడం తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని చెప్పారు. ఒకప్పుడు రక్షణ పరి శోధనా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ లకు మాత్రమే నిలయమైన హైదరాబాద్.. నే డు ప్రైవేట్ రంగంలోనూ ప్రెసిషన్ ఇంజినీరి ంగ్ పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిందన్నా రు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితు ల్లో.. జాతీయ భద్రత కోసం అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ సమాచారం ఆ దిశగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలను అ న్ని రకాలుగా ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చా రు. కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేసి.. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆ హ్వానించారు. 'అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'.. ఆ యిల్ ఫీల్డ్ సర్వీసెస్ అండ్ ఎక్విప్‌మెం ట్(వోఎఫ్ఎస్ఈ), ఇండస్ట్రియల్ అండ్ ఎనర్జీ టెక్నాలజీ(ఐఈటీ), టెక్నాలజీ అండ్ డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యా ప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వ హిస్తున్నట్టు తెలిపారు. ఈ యూనిట్‌తో కొత్త గా 230 మందికి ఉపాధి అవకాశాలు లభిం చనున్నాయన్నారు.

# రికార్డు స్థాయిలో మారుతి కార్ల ఉత్పత్తి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ మరో రికార్డును సృష్టించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సం స్థ 23.4 లక్షల యూనిట్ల వాహనాలను ఉత్పత్తి చేసింది. ఒకే ఏడాది ఇంతటి స్థాయి లో వాహనాలను ఉత్పత్తి చేయడం ఇదే తొలి సారని కంపెనీ పేర్కొంది. కేవలం ప్యాసింజర్ వాహనాలను భారత్‌కు తయారు చేసి ఈ రి కార్డు నెల కొల్పినట్టు దేశీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా వెల్లడించింది. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ, సీఈవో హిసాచి తకేచి మాట్లాడుతూ.. ప్రపం చవ్యాప్తంగా చాలా దేశాల్లో కార్లను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ ఒకే దేశంలో ఒకే ఏడాది ఇం తటి స్థాయిలో ఉత్పత్తి జరుపడం ఇదే తొలి సారని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0ని ప్రకటించడం తోపాటు మార్కెట్లు మరింత బలోపేతం కావ డం, చిన్న స్థాయి కార్లకు పెరుగుతున్న డిమాం డ్‌తో కార్ల అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపో తున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా కార్లకు పె రుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఏ టా ఉత్పత్తి సామర్థ్యాన్ని 40 లక్షలకు పెంచుకు నేయోచనలో ఉన్నట్టు ఆయన తెలిపారు. గతేడా ది డిజైర్, ఫ్రాంక్స్, స్విఫ్ట్, ఎర్టిగా, బాలెనో మా డళ్లు అత్యధి కంగా అమ్ముడయ్యాయి. ప్రస్తుతం సంస్థకు దేశవ్యాప్తంగా నాలుగు ఉత్పత్తి కేం ద్రాలు ఉండగా, ఐదో ప్లాంట్ త్వరలో అందు బాటులోకి రాబోతున్నది.

# సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో సి.సి.ఇ ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ



**నమస్తే భారత్ :-** మరిపెడ సీతరాంపురం ప్రాథ మిక పాఠశాలలో విద్యార్థులకు సిసిఈ ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులను రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాను సారం విద్యార్థులకు పంపిణీ చేసినట్లు పాఠశా ల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ తె లిపారు. పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యా య సమావేశం ఏర్పాటు చేసి సందర్భంగా ఆ యన మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యా ర్థులు ఎండలో తిరగకుండా ఇంటి వద్ద ఉం టూ చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకో వాలని తెలిపారు. వేసవి సెలవులలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవా లి అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు గుగులోత్ మంగీలాల్,లింగాల మ హేష్.గౌడ్.వెంకటేశ్వరరావు,సందీప్ కుమార్, కవిత, ఆదిలక్ష్మి ,సారిక,విద్యార్థుల తల్లిదండ్రు లు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు. పాల్గొన్నా రు.

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మొబైల్ డిజిటల్ ఎక్సరే వాహనం ద్వారా టీబీ ఉచిత నిర్ధారణ పరీక్షలను గురువారం ప్రారంభించారు వైద్యులు డాక్టర్ గుగులోతు రవి



**నమస్తే భారత్ :-** మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో మొబైల్ డిజిటల్ ఎక్సరే ద్వారా టీబీ నిర్ధారణ శిబిరాలు ప్రారంభం మరి పెడ, 'టీబీ ముక్త్ భారత్' (క్షయ రహిత భారత్) లక్ష్యంలో భాగంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మొబైల్ డిజిటల్ ఎక్సరే వా హనం ద్వారా టీబీ ఉచిత నిర్ధారణ పరీక్షలను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమా న్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షించారు. ఈ సందర్భ ంగా డాక్టర్ రవి మాట్లాడుతూ. టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి, పూర్తిస్థాయి చికి త్స అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ మని తెలిపారు. అత్యాధునిక డిజిటల్ ఎక్సరే సదుపాయం ఉన్న ఈ మొబైల్ వాహనం మరిపెడ మండలంలోని మరిపెడ ఎల్లంపేట, తాళ్లవుకల్, మరియు వీరారం గ్రామాల్లో నాలు గు రోజుల పాటు అందుబాటులో ఉంటుందని ఆయ న పేర్కొన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మ ందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఈ శిబిరానికి వచ్చి ఉచి తంగా ఎక్సరే పరీక్షలు చేయించుకోవాలని ఆ యన కోరారు. టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగా మం దులు, పౌష్టి కాహారం కోసం ఆర్థిక సహాయం అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, టీబీ సూపర్వైజర్ ఆచార్యులు,ఎక్సరే టెక్నీషియ న్ విజయకుమార్ ఏఎన్ఎం అశ్విని, ఆశా కా ర్యకర్తలు లలిత, జ్యోతి, మంగమ్మ, శ్రీజ మరి యు ఇతర వైద్య సిబ్బ ంది తదితరులు పాల్గొ న్నారు.

## "గ్రామ స్వరాజ్యం నుంచి స్థానిక స్వపరిపాలన దాకా -- పంచాయతీ రాజ్ వ్యవస్థ సమగ్ర విశ్లేషణ"...మధుబాబు చికిలే



సామాజిక శాస్త్రవేత్త, జాతీయ డైరెక్టర్ ప్రపంచ మానవ హక్కుల సమితి.

1. **పంచాయతీ రాజ్ దినోత్సవం -- ఆవిర్భావం, ప్రాముఖ్యత**

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24ను భారతదేశం పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటు ంది. 1993లో 73వ రాజ్యాంగ సవరణ అమ ల్లోకి వచ్చిన దినం ఇదే. గ్రామ స్థాయిలో ప్రజా స్వామ్యాన్ని బలపరచడం, "గ్రామ స్వరాజ్యం" అనే మహాత్మా గాంధీ సిద్ధాంతానికి జీవం పో యడం ఈ వ్యవస్థ లక్ష్యం.

2. **చరిత్ర -- కమిషన్లు మరియు సిఫారసులు**

**పంచాయతీ రాజ్ వ్యవస్థ అభివృద్ధిలో కీలక కమిటీలు:**

బల్వంత్ రాయ్ మెహతా కమిటీ (1957): మూ డు స్థాయిల వ్యవస్థ సూచన

అశోక్ మెహతా కమిటీ (1978): జిల్లా కేంద్రిత పాలన, రాజకీయ పాత్రకు ప్రాధాన్యం

జి.వి.కే. రావు కమిటీ (1985): అభివృద్ధి కా ర్యక్రమాల్లో పంచాయతీలకు కీలక పాత్ర

ఎల్.ఎం. సింగ్వి కమిటీ (1986): రాజ్యాంగ హోదా అవసరం

సర్కారియా కమిషన్ (1988): కేంద్ర–రాష్ట్ర–స్థా నిక సమన్వయం

ఈ సిఫారసుల ఫలితంగా 73వ రాజ్యాంగ సవ రణ వచ్చింది.

3. **73వ రాజ్యాంగ సవరణ -- ప్రధానాంశాలు**

మూడు స్థాయిల పంచాయతీ వ్యవస్థగ్రామ సభ కు చట్టబద్ధ హోదారిజ/రూ, మహిళలకు రిజర్వే షన్లుఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు రాష్ట్ర ఫైనాన్స్ ఢ ఎలక్షన్ కమిషన్లు11వ షెడ్యూ ల్‌లో 29 అంశాలు

4. **పంచాయతీల అధికారాలు -- 3ఖీ సూత్రం**

**ఫంక్షన్స్ (విధులు), ఫండ్స్ (నిధులు), ఫంక్షనరీస్ (సిబ్బంది)**

ఈ మూడు లేకుండా పంచాయతీలు బలహీన మవుతాయి.

5. **పంచాయతీ, వీుఉజ్ఖ,ఉజ వ్యవస్థ**

**గ్రామ పంచాయతీ: ప్రజలతో నేరుగా సంబంధం**

MPTC (మండల పరిషత్): అభివృద్ధి సమ న్వయం

ఉజ (జిల్లా పరిషత్): జిల్లా స్థాయి ప్రణాళికలు

6. **11వ షెడ్యూల్ -- పంచాయతీలకు 29 అంశాలు (విస్తృతంగా)లిలి**

(A) వ్యవసాయం ఢ సహజ వనరులువ్యవ సాయం, విస్తరణ సేవలుభూమి సంస్కరణలు చిన్నపాటి నీటిపారుదలజలవనరుల నిర్వహణప శసంవర్ధక, పాలు, కోళ్లుమత్స్య పరిశ్రమ

(B) పర్యావరణం సామాజిక అటవీ చిన్న అట వీ ఉత్పత్తులు

(C) గ్రామీణ పరిశ్రమలు చిన్నపాటి పరిశ్రమ లు ఖాదీ, కుటీర పరిశ్రమలు

(D) మౌలిక వసతులు గ్రామీణ గృహ నిర్మా ణం తాగునీరు ఇంధనం ఢ మేత రహదారులు, వంతెనలు గ్రామీణ విద్యుతీకరణ పునరుత్పాదక ఇంధనం

(E) పేదరిక నిర్మూలన పేదరిక నిర్మూలన పథ కాలు

(F) విద్య ఢ నైపుణ్యం ప్రాథమిక, మాధ్యమిక విద్య వృత్తి విద్య వయోజన విద్య

(G) సాంస్కృతిక అభివృద్ధి గ్రంథాలయాలు సాంస్కృతిక కార్యక్రమాలు

(H) ఆరోగ్యం ఢ మార్కెట్లు మార్కెట్లు ఆరోగ్యం, పారిశుధ్యం కుటుంబ సంక్షేమం

(I) సామాజిక సంక్షేమం మహిళా, శిశ అభివృ ద్ధి దివ్యాంగ సంక్షేమం SC/ST సంక్షేమం

(J) పబ్లిక్ సిస్టమ్స్ ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) కమ్యూనిటీ ఆస్తులు

7. **సాధించిన విజయాలు**

గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యం బలోపేతం మ హిళల భాగస్వామ్యం పెంపు గ్రామీణ అభివృద్ధి వేగవంతం

8. **సవాళ్లు**

29 అంశాల పూర్తి బదిలీ లోపం ఆర్థిక స్వావల ంబన కొరతశిక్షణ, సామర్థ్య లోపం రాజకీయ జోక్యం

9. **భవిష్యత్తు మార్గదర్శకం**

పూర్తి 3ఖీ అమలు ఈ–పంచాయత్ వ్యవస్థ గ్రా మ సభబలోపేతం సామాజిక ఆడిట్ తప్పనిసరి

10. **కేబినెట్ స్థాయి విధాన సూచనలు**

ప్రతి అంశానికి ఆక్టివిటీ మాపింగ్ నిధుల నేర బదిలీ ప్రజా పర్యవేక్షణ వ్యవస్థ యువత నాయ కత్వ ప్రోత్సాహంముగింపుపంచాయతీ రాజ్ వ్య వస్థ భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. 29 అంశాల సమగ్ర అమలు జరిగితే గ్రామం ఒక స్వయం పాలిత ప్రభుత్వ యూనిట్గా ఎదు గుతుంది."గ్రామం బలపడితే దేశం బలపడుతు ంది" --- ఇది ఒక ఆలోచన కాదు, అభివృద్ధి దిశగా మార్గదర్శక సూత్రం.

## డ్రైవర్ ఆత్మహత్యాయత్నం బాధాకరం ఆత్మహత్యలు కాదు, ఐక్య పోరాటమే పరిష్కారం ప్రభుత్వం వెంటనే స్పందించాలి ఆర్ టి సి కార్మికుల ఆందోళనపై ప్రశాంత్ ముదిరాజ్



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 23:** ఆర్ టి సి సమ్మె నేపథ్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట బ స్టాండ్ ఎదుట ఓ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం చే యడం తీవ్రంగా కలచివేసే విషయం. తమ డి మాండ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందన్న మనస్తాపంతో డ్రైవర్ శంకర్ గౌడ్ పె ట్రోల్ పోసుకొని నిప్పంటించుకోవడం చాలా బాధాకరం. అదృష్టవశాత్తు తోటి సిబ్బంది వెం టనే స్పందించి మంటలు ఆర్పి, ఆయనను ఆ సుపత్రికి తరలించడం కొంత ఊరటనిచ్చే విష యం. ఇలాంటి ఆత్మహత్యాయత్నాలు సమస్యల కు పరిష్కారం కావు. ప్రాణం ఎంతో విలువైన ది. కాబట్టి కార్మికులు, ఉద్యోగులు ఎవరైనా ఇ లాంటి తీవ్రమైన నిర్ణయాలకు వెళ్లకుండా, ధైర్య ంగా, ఐక్యంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చే స్తున్నాం.

పోరాడితే కోల్పోయేదేమీ లేదు -- బానిస సంకెళ్లు తప్ప ఆర్ టి సి కార్మికుల న్యా యమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిగ ణనలోకి తీసుకుని, పరిష్కారం చూపాలని కోరుతున్నా ం. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరిం చడం ద్వారా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకు ండా చూడాలి.

ఈ క్రమంలో కార్మికుల న్యా యమైన పోరా టానికి మా పూర్తి మద్దతు ఎల్ల ప్పుడూ ఉంటు ంది.

కానీ ప్రాణాలకు ముప్పు కలిగించే ఇలాంటి చ ర్యలను పూర్తిగా నివారించాలని మరోసారి విజ్ఞ ప్తి చేస్తున్నాం.

## తెలంగాణ భవిష్యత్ కాపాడటమే కేసీఆర్ లక్ష్యం : మాజీ మంత్రి జీవన్ రెడ్డి




**సిరిసిల్ల :** కుట్రలు, కుతంత్రాలతో పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ భవిష్యత్‌ను కాపాడటమే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలం గాణస మాచారంఇటీవల జరిగిన జగిత్యాల సభ తెల ంగాణ సమాజానికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పోవాలే కేసీఆర్ రావాలేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు యావ త్ తెలంగాణ ప్రజలకు జీవధార అని వెల్లడించారు. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు అని వివరించారు. కేసీఆర్, హరీష్‌రావు, అధికారులను కేసులో ఇరికిం చాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని అన్నారు.ప్రతి రోజు రేవంత్ రెడ్డికి కలలో కేసీఆర్ కనపడుతున్నాడని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు : కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీప్రసాద్

**హైదరాబాద్ :** రాష్ట్రప్రభుత్వ దుర్మార్గ విధానాల ఫలితంగా అన్ని వర్గాలు రోడ్ల పైకి వస్తు న్నాయని కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆర్టీసీ కార్మికులు నుంచి సమ్మె ప్రారంభిస్తే వాటిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆరో పిం చారు.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని కేసీఆర్ హయంలో ఆగస్టు 2023 లో గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని, నాడు ఎన్నికల కోడ్ రావడంతో నిర్ణయం అపాయింటెడ్ డే రాలేదని తెలిపారు. మొత్తం 32 డిమాండ్ల పై ఆర్టీసీ కార్మికులు సమ్మె నోటిస్ ఇస్తే ఆర్టీసీ యాజమాన్యం చర్చలకు పిలువలేదని ఆరోపించారు. ఆర్టీసీ బస్సులకు నైపుణ్యం లేని డ్రైవర్లను తాత్కాలికంగా నియ మించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.నిన్న తాత్కాలిక డ్రైవర్ నిర్వాహకంతో 38 మంది ప్రయా ణికులు గాయ పడ్డారని వివరించారు. తాం డూరు లో పోలీసులు జారీ చేసిన హెచ్చరిక దుర్మార్గంగా ఉందని , సీఎం జిల్లాలో




పోలీసులు ఎమెర్జెన్సీ రోజులను గుర్తుకు తెస్తున్నారని వెల్లడించారు. సమ్మె పై బీజేపీ గోడ మీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తోందని దుయ్యబట్టారు.ఆర్టీసీ సమ్మె వెనక హరీష్ రావు ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు ఆర్టీసీ కార్మికులకే కాదు. సమస్యల్లో ఉన్న వారి ఎవరికైనా మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ అమలు చేసింది కేసీఆర్ మాత్రమేనని వెల్లడించారు. కాళేశ్వరం ఘోష్ కమిషన్ నివేదిక పై హై కోర్టు తీర్పు తో ప్రభుత్వానికి కను విప్పు కావాలని సూచిం చారు.ఘోష్ కమిషన్ రిపోర్ట్ నేపథ్యంలో ఇరిగేషన్ ఇంజినీర్ల పై క్రమశిక్షణ చర్యలకు ఇచ్చిన చేశారు.

## కాళేశ్వరం కేసు విషయంలో హై కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు : మాజీ మంత్రి తలసాని

**హైదరాబాద్ :** కాళేశ్వరం కేసు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాం టిదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నా రు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీ డియా సమావేశంలో ఆయన మా ట్లాడ ారు.మేధా పర్వతం లాంటి కేసీఆర్‌పై ఉమ్మేస్తే తిరిగి కాంగ్రెస్ నాయకుల పైనే పడిందని వివ ర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు , నిధులు, నియామకాల ట్యాగ్ లైన్ తో తెల ంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్అని పేర్కొన్నారు.వచ్చిన తెలంగాణలో రైతులు సంతోషంగా ఉండాలని



ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మించారని గుర్తు చేశారు. కాళే శ్వరం ప్రాజెక్టులో ఒక బ్యారేజ్ మేడిగడ్డ . క ాళేశ్వరం అంటే 100 కంపోనెట్లని, అందులో మేడిగడ్డ బ్యారేజ్ ఒకటని అన్నారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగిపోతే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి లక్ష కోట్ల అవినీతి అంటూ తమ పై దుష్ప్రచారం చేశారని ఆరో పించారు. మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లను రిపేర్ చేస్తామని ఎల్అండ్‌టీ ముందుకు వస్తే బెదిరించారని తెలిపారు . మేడిగడ్డ కుంగినప్పుడు ఆగమేఘాల మీద వచ్చిన ఎన్డీఎస్ఏ , ఎస్ఎల్‌బీసీ కుంగి 8 మంది చని పోతే ఎందుకు రాలేదని ప్రశ్ని ంచారు. తెల ంగాణ సమాచారంకాళేశ్వరం ప్రాజెక్టు ద్వా రా లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే తెలంగాణ రాష్ట్ర ంలో అత్యధికంగా వరి ధాన్యం వచ్చిం ది.వ చ్చిన ధాన్యం చూసి కేంద్రమే ఆశ్చ ర్యపో యింది.ఆఖరికి వరి కొనలేమని కేంద్రం చేతు లెత్తేసిందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డికి పరి పాలన చేత కాదని, అన్ని వర్గాల వారు ప్రభు త్వం పై కోపంతో ఉన్నారని వెల్లడి ంచా రు.ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే దిశగా కు ్టల ంసంస్థను ప్రైవేట్ పరం చేసే దిశగా కు ట్రలు చేస్తున్నదని శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్ హయంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై కేబినెట్‌లో కోల్పోయిందని తెలిపారు.

## నగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం.. ఆకాశం మేఘావృతం..

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహా నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల వరకు తీవ్రమైన ఎండలు దంచి కొట్టగా.. ఆ తర్వాత ఉన్నట్టుండి వాతావరణం చేంజ్ అయ్యింది. ప్రస్తుతం ఆకాశం మేఘావృతమై ఉంది. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్, కామారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో రానున్న 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.నగరంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములతో కూడిన వర్షాలు కురవొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో ద్రోణి, క్యూము లోని ంబస్ మేఘాల ప్రభావం నెలకొందని



వాతావరణశాఖ వెల్లడించింది. శుక్రవారం నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. అదేవి ధంగా రాష్ట్రంలో రానున్న మూడు రో జుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నది.

## కేసీఆర్ చిత్రపటానికి కాళేశ్వరం జలాలతో అభిషేకం



**గన్నేరువరం :** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం డి 8 కెనాల్ వద్ద కాళేశ్వర జలాలతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేష్ అభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ వల్లే గన్నేరువరం మండలం కాళేశ్వర జలాలతో సస్య శ్యావ ంలమై ందన్నారు.తెలంగాణ సమాచా ంమం డలంలో 2వేల ఎకరాల సాగు నుంచి 17వేల ఎకరాల సాగు పెరిగిందని, 15 లక్షలు పలికే భూముల ధరలు రూ. 50 లక్షలు పెరిగిందని తెలిపారు. ఎర్రటి ఎండాకాలంలో కూడా కాలువ ద్వారా నీళ్లు అందడానికి గులాబీ జెండా కారణమన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, కుతంత్రాలపై ధర్మం గెలిచిందని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేతలు తప్ప రైతులకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## తెలంగాణ వ్యాప్తంగా రెండో రోజు కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె

**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్నది. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్నది. పోలీసుల పహారాలో బస్సుకో కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా నడు పాలని చూస్తున్నది. అయిన చెక్కు చెద రని ఆర్టీసీ కార్మికులు తెల్లవారుజాము నుంచే బ స్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కదల నీయ డం లేదు. పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.



ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు లేక పోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ధరలు చెల్లించ ప్రయాణించాల్సిన దుస్థితి నెల కొంది.తెలంగాణ సమాచారంమెదక్ ఆర్టీసీ డిపో నుంచి తెల్లవారుజామున బస్సులు నడిపే ందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య బస్సులు నడిపేందుకు డిపో నుంచి బస్టాండ్ వరకు బస్సులు తీసుకురాగా కార్మికులు సమా చారం తెలుసుకొని భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నారు. ఆర్టీసీ బస్సులను అడ్డు కోవడంతో పోలీసులు కార్మికులను బల వం తంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తర లించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 తొమ్మిది డిపోల్లో 600 వందల బస్సులు నిలి చిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యా ప్తంగా సమ్మె కొనసాగుతున్నది. కామరెడ్డి జిల్లాలో ఆర్టీసీ కార్మికుల టెంట్‌ను పోలీసులు తొలగించడంతో వివాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా రెండో రోజు బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి.

## వడగళ్ల వాన బీభత్సం, మరో రెండు రోజులు ఈ జిల్లాలకు తాజా హెచ్చరిక..

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరి స్థితులు నెలకున్నాయి. ఒక వైపు వడ ్గాల్పులు కొన సాగుతుంటే.. మరో వైపు వడగళ్ల వానలు కురుస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాల తో రైతులకు నష్టం వాటిల్లింది. ఇటు ఏపీలో వడగాల్పుల పైన విపత్తుల నిర్వహణ శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. ఇక.. తెలంగాణలో పలు జిల్లాల్లో రానున్న రెండు రోజులు మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతా వరణ శాఖ తాజాగా అలర్ట్స్ ఇచ్చింది.రెండు తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో అనూ హ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రా ్ష్టం లో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మో స్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వా తావరణ శాఖ తెలిపింది. ద్రోణి, కూ ్యములో నింబస్ మేఘాల ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు పడతాయి. ఈ సమ యంలో గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగ ంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఇవాళ ములుగు, భద్ర ాద్రి, ఖమ్మం, రంగారెడ్డి, వికారాబాద్, సం గారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలకు వర్ష సూచన ఉందని అంచనావేసింది. కాగా.. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు వడగళ్ల వాన తీవ్ర బీభత్సాన్ని సృష్టి ంచాయి. ముఖ్యంగా తెలంగాణలోని ములుగు, ఏపీలోని నంద్యాల జిల్లాలో కురిసిన వానకు సామాన్య ప్రజలతో పాటు రైతాంగం తీవ్రంగా నష్టపోయింది.వర్షాల వేళ తాజా హెచ్చరికలుములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపో యింది. ఈదురు గాలులతో కూడిన



వడగళ్ల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో భారీగా వడగళ్ల వాన కురిసింది. గాలుల ధాటికి పలు గ్రామాల్లో ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ప్రజలు భయంభ్రాంతులకు గురయ్యారు. ఏటూరు నాగారం - కమలాపూర్ మార్గంలో భారీ వృక్ష ాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. నం ద్యాల జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గాలి వాన ధాటికి వందల ఎకరాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంట నేలపాలు కావడంతో రైతులు భారీగా నష్టపోయారు. రుద్రవరం మండలంలో ఉరు ములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురి సింది. ఆకస్మిక వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేలకూలిన విద్యుత్ తీగలు, స్తంభాలతో అత్యంత జాగ్రత్తగా ఉం డాలని.. వాటిని తాకవద్దని అధికారులు సూ చించారు. రాబోయే కొన్ని గంటల్లో మళ్లీ వర్ష సూచన ఉన్నందున సూచించారు.

## గ్రామంలో ఐస్‌క్రీమ్ అమ్మితే రూ.5 వేలు జరిమానా




**పోతంగల్ :** తమ గ్రామంలో నాసిరకం ఐస్‌క్రీమ్ అమ్మితే జరిమానా విధిస్తామని గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ హెచ్చరించారు. ఈమేరకు నిజామాబాద్ జిల్లా పోతంగల్ హంగర్గ గ్రామానికి వెళ్లే ప్రధాన కూడలి వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.సర్పంచ్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ బయటి నుంచి వచ్చే తోపుడు బండ్లలో నాణ్యత లేని, రంగు,రసాయనాలు కలిపిన ఐస్‌క్రీమ్‌లు అమ్ముతున్నారని వీటి వల్ల పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.5 వేల జరిమానా విధిస్తామని అన్నారు. దీంతో పాటు నాసిరకం చిప్స్ ప్యాకెట్ అమ్మవద్దని, జంక్‌ఫుడ్స్ నిషిద్ధమని తెలిపారు .అనంతరం శివాజీ చౌక్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ మొండి వైఖరి.. పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న ఆర్టీసీ డ్రైవర్



**వరంగల్ :** ఆర్టీసీ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం తీవ్ర సంచలనం కలిగించింది.
నిన్నటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె దిగిన ఆర్టీసీ కార్మికులు రెండోరోజు అన్ని ఆర్టీసీ డిపోల ఎదుట మహా ధర్నాకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా గురువారం నర్సంపేట డిపో ఎదుట ధర్నాలో పాల్గొన్న డ్రైవర్ కోలా రమేశ్‌గౌడ్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటి ంచు కున్నాడు. సహచర కార్మికులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేసి తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

## హైదరాబాద్ నడిబొడ్డున సీక్రెట్ వ్యూ పాయింట్.. సన్ రైజ్, సన్ సెట్ ఇక్కడినుంచి చూస్తే ఫుల్ కిక్కు..

**హైదరాబాద్ :**హైదరాబాద్ వాసులు నిత్యం ఉద్యోగాలు, ఉపాధి అంటూ ఉరుకులు, పరుగుల జీవితం గడుపుతారు. అటు విద్యార్థులు సైతం స్కూళ్లు, కాలేజీలు అంటూ బిజీగా ఉంటారు. ఈ క్రమంలో కాస్త సమయం దొరికినా సిని మాలకు, టూర్ లకు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. ఇక కొంతమంది నగరం నుంచి కేవ లం సన్ రైజ్, సన్ సెట్ చూసేందుకు ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్తుంటారు. మరి కొంతమంది దగ్గర్లోని ఉస్మాన్ సాగర్, ఉస్సేన్ సాగర్ తీర ప్రాంతానికి వెళ్తారు. నిజానికి హైదరాబాద్ లో



సూర్యాస్తమయం, సూర్యోదయం విజువల్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. ఇక్కడి ప్రత్యేకమైన వాతావరణం కారణంగా క్షుణ్ణంగా గమనించిన వారికే ఆ అనుభూతి కలుగుతుంది.అయితే హైదరాబాద్ లోని సూర్యోదయం, సూర్యాస్తమయం చూసే ందుకు ఎక్కడికో ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పనిలేదు. ఇప్పుడు హై దరాబాద్ నడిబొడ్డునే అందరినీ ఆశ్చ ర్యప రిచేలా ఓ సీక్రెట్ వ్యూ పాయింట్ బయ టపడింది. ఆ వ్యూ పాయింట్ చాలా మందికి తెలియదు. కానీ మీరు ఇక్కడికి చేరుకుంటే చాలు భాగ్యనగరంలోని అద్భుతమైన సూర్యా స్తమయం, సూర్యోదయంను తనివితీరా ఆస్వా ధించొచ్చు. అలాగే హైదరాబాద్ సిటీ మొత్తం మీ కళ్ల ముందు కనిపిస్తుంది. ఈ వ్యూ పాయింట్ ఎక్కడో లేదు.. హైదరాబాద్ నడిబ ఇక్కడికి చేరుకోవడం కూడా ఈజీనే. .బంజారాహిల్స్ రోడ్ 12, ఎంఎల్ఏ కాలనీకి దగ్గర్లో ఉన్న ఈ వ్యూ పాయింట్ ను స్థానికులు హుడా హైట్స్ వ్యూ పాయింట్ అని పిల ుస్తున్నారు. సూర్యోదయం, సూర్యాస్తమయం చూసేందుకు అలా సులభంగా ఇక్కడకు చేరుకోవచ్చు. ఈ ప్రాంతాన్ని హైదరాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ అభివృద్ధి చేసి ంది. అలాగే ఈ ప్రాంతం ఎత్తులో ఉంటుంది. అందువల్ల ఈ ప్రాంతాన్ని హుడా హైట్స్ వ్యూ పాయింట్ అని పిలుస్తుంటారు.

# తిరుమలలో ఆధ్వర్యంలో..: వరల్డ్ క్లాస్



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. మంగళవారం నాడు 73,324 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 22,955 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.89 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 10 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఆరు నుండి ఎనిమిది గంటల సమయం పట్టిం ది.తిరుమలలో శ్రీవేంకటేశ్వర మ్యూ జియం ఆధునీకరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. దాదాపుగా తుదిదశకు చేరు కున్నాయి. ఈ ఆధునికీకరణ పనులను తాజాగా టీటీడీ అదనపు కార్యనిర్వ హణా ధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షించారు. మ్యూజియం ఆధునీకరణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యలో ఈ పనులు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లా డారు. ఈ ఏడాది శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా మ్యూజియం ప్రారంభించేందుకు వీలుగా నిర్మాణ పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేలా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.సుమారు 1.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న మ్యూజియంలో దాదాపు లక్ష చదరపు అడుగుల మేర పనులు పూర్తయ్యాయని, మొత్తం 14 గ్యాలరీలను అత్యాధునిక సాంకేతికతతో భక్తులకు ప్రత్యేక అనుభూతి కలిగేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. తిరుమల క్షేత్ర వైభవం, ఆలయ చారిత్రక నేపథ్యం, శాసనాలు, అన్నమాచార్య గ్యాలరీ, పల్లవులు, చోళులు, విజయనగర రాజులు వంటి వివిధ రాజవంశీయులకు శ్రీవారితో ఉన్న అనుబంధాన్ని గ్యాలరీలలో ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు.మ్యూజియాన్ని దీర్ఘకాలం పాటు పర్యవేక్షించడానికి ఓ ప్రొఫెషనల్ ఏజెన్సీ ద్వారా వివరించారు.

# బీజేపీకి ఇక మొసళ్ల పండగే..! తేల్చేసిన విజయసాయిరెడ్డి..



**అమరావతి :**పన్నెండేళ్లుగా కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వాన్ని నడుపుతున్న బీజేపీకి తాజాగా డీలిమిటేషన్-మహిళా బిల్లుల అమలు కోసం చేపట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో లోక్ సభలో భారీ షాక్ తగిలింది. పార్లమెంట్ ఉభ యసభల్లో 2/3 వంతు మెజార్టీ అవసరమని తెలిసినా, అది తమకు లేదని తెలిసినా పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ముం దుకెళ్లిన బీజేపీకి భంగపాటు తప్పలేదు. ఈ నేపథ్యంలో వైసీపీ మా చలన వ్యాఖ్యలు చేశారు.131వ రాజ్యాంగ సవరణను ఆమోది ంపజేయడంలో బీజేపీ విఫలమవడం, జాతీయ సమైక్యతను బలోపేతం చేయడంతో పాటు విస్తృత జాతీయ ప్రయోజనాలకు కూడా దోహ దపడే 'ఒకే దేశం, ఒకే ఎన్నిక', ఉమ్మడి పౌర స్మృతి' వంటి ఇతర ప్రధాన సంస్కరణలకు ముందున్న మార్గం కఠినంగా ఉంటుందని సూచి స్తోందని విజయసాయిరెడ్డి తేల్చిచెప్పే శారు. అంటే జమిలి ఎన్నికలతో పాటు ఉమ్మడి పౌరస్మృతి వంటి అంశాల అమల్లోనూ బీజేపీకి ఇవే కష్టాలు ఎదురుకాబోతున్నాయని చెప్పేశారు. లోక్ సభలో ప్రస్తుతం 2/3 మెజార్టీకి బీజేపీ దాదాపు 66 సీట్ల దూరంలో ఉంది. ఈ లోటు ఇప్పట్లో భర్తీ అయ్యేది కాదు. అలాగని వైసీపీ వంటి పరోక్ష మిత్రపక్షాలు మద్దతిచ్చినా ఈ లోటు భర్తీ కాదు. రాజ్యసభలోనరే దాదాపు ఇలాంటి పరిస్థితే ఉంది. అయితే రాజ్యసభలో సీట్లు పెంచుకునేందుకు అవకాశం ఉంది.

# పది ఫలితాల విడుదల తేదీలు ఫిక్స్ ఏపీ, తెలంగాణలో ఇలా..



**అమరావతి :**పదో తరగతి పరీక్షల ఫలితాల షెడ్యూల్ ఖరా రు అయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పది వాల్యుయేషన్ తుది దశకు చేరుకుంది. ఈ నెల 23వ తేదీతో మూలా ్యంకనం పూర్తి చేసారు. మార్కులు.. ఫలితాల ప్రక్రియ వేగ వంతంగా పూర్తి చేస్తున్నారు. అదే సమయంలో ఎక్కడా ఎలాంటి పొం పొరపాట్లకు అవకాశం లేకుండా ఫలితాల విడుదలకు వీలుగా కసరత్తు చేస్తున్నారు. ఫలితాల తేదీ దాదాపు ఖరారు చేసారు. రెండు రాష్ట్రాల్లోనూ ఒక్క రోజు తేడాతో ఫలితాలు విడుదల దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం ప.తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి ఫలితాల వెల్లడి దిశగా అది ,కారులు కసరత్తు చేస్తున్నారు. ఏపీ లో ఇప్పటికే పరీక్షా పత్రాల వాల్యుయేషన్ పూర్తి కాగా, తెలంగాణలో ఈ నెల 23తో పూర్తి చేసే విధంగా షెడ్యూల్ ఫిక్స్ చేసారు. ఏపీలో మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వంరకు జరిగిన పదో తరగతి పరీక్షలకు 6,40 ,916 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 15 వరకు మూల్యాంకనం కొనసాగింది. ప్రస్తుతం మార్కుల ప్రాసెసింగ్ కొనసాగు తోంది. తొలుత ఈ నెల చివరి వారంలోనే ఫలితాలను ప్రకటించాలని అధికారులు భావించారు. కాగా, తాజాగా మే నెల మొదటి వారం నాటికి పదో తరగతి ఫలితాలు వెల్లడించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాగా ఈసారి పదో తరగతి విద్యార్థులకు 6 మార్కులు అదనంగా అందరు విద్యార్థులకు కలవనున్నాయి. హిందీలో 2 మార్కులు, ఇంగ్లీష్‌లో 4 మార్కులు చొప్పున కలిపే విధంగా ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయి ంచింది.రెండు రాష్ట్రాల్లోనూ మే తొలి వారంలో విడుదలకాగా, తెలంగాణలో మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 13తో ముగిసాయి. మొత్తం 5.17 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు రాశారు. తెలం గాణలో పదో తరగతి పరీక్షా పత్రాల వాల్యుయేషన్ ఏప్రిల్ 1 నుంచే ప్రారం భమైంది. ఏప్రిల్ 23వ తేదీతో ఈ మూల్యా ంకన ప్రక్రియ పూర్తికానుంది. ఈ ప్రక్రియ పూర్తి చేసి.. మార్కుల నమోదు ప్రాసెస్ ప్రక్రి యకు మరో పదో రోజుల సమయం పదు తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో, మే 4 లేదా 5వ తేదీల్లో పదో తరగతి ఫలితాలు వెల్లడించాలని అధికారులు భావిస్తున్నారు. వీలైనంత త్వరగా ఫలితాలు వెల్లడించేందుకు ప్రయత్నం చేస్తున్నామని... ఫలితాల వెల్లడి సమయంలో విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బంది

# 2029 నుంచే మహిళా బిల్లు అమలుకు చర్యలు: కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



**విజయవాడ, ఏప్రిల్ 23:** మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానిగా నరే ంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో 'నారీ శక్తి వందన్ అధినియం' ఒకటని అన్నారు. మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని ముందుకు తీసుకొచ్చామని చెప్పారు. మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ ఉండాలని అంటూనే.. 2014కి ముందు ఉన్న ప్రభుత్వాలు దీనిని అమలు చేయకుండా సాకులు చెప్పాయని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలతో చర్చించి, అత్యధిక మెజారిటీతో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను 2029 ఎన్నికల నుంచే అమలు చేసేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. 25 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకున్న విపక్షాలు మరోసారి ఆటంకపరుస్తున్నాయని మండిపడ్డారు. మహిళలు పార్లమెంట్‌కు విచ్చేసి గ్యాలరీలో కూర్చుని ఎదురు చూశారని తెలిపారు

# కోర్టులో న్యాయవాదులకు తప్పిన ప్రమాదం.. గాలి ఆడక ఇబ్బందులు పడ్డ లాయర్లు



**అమరావతి :** ఏపీలోని విజయవాడ చెందిన న్యాయవాదులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. దాదాపు గంటకు పైగా లిఫ్ట్ ఇరుక్కొని గాలి ఆరుగురు న్యాయవాదులు ఆడక ఇబ్బందులు పడ్డారు. విజయవాడ కోర్టు కాంప్లెక్స్‌లోని 7వ అంతస్తులో న్యాయవాదులు ఎక్కిన లిఫ్ట్ సాంకేతికలోపంతో మధ్యలోనే ఆగిపోయింది . దీంతో అందులో ఊపిరి ఆడక దాదాపు 40 నిమిషాల పాటు సతమ తమయ్యారు.చివరకు టెక్నికల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది లిఫ్ట్‌లోకి ఆక్సిజన్ పంపి లిఫ్ట్‌కు మరమ్మతులు చేయడంతో న్యాయ వాదులు సురక్షితంగా కిందకు దిగడంతో అందరూ ఊపరిపీల్చుకున్నారు. . చివరకు టెక్నికల్ సిబ్బం ది మరమ్మతులు చేయడంతో న్యాయ వాదు లు సురక్షితంగా కిందకు దిగడంతో అందరూ ఊపరిపీల్చుకున్నారు.
కాగా భవనంలో తరుచు సాంకేతిక సమస్యలతో న్యాయవాదులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ న్యాయవాదులు కోర్టు ఆవరణలో కొద్దిసేపు నిరసన తెలిపారు. సాంకేతిక సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జగన్ ఉద్యోగుల పాలిట నరరూప రాక్షసుడు : అశోక్ బాబు

**అమరావతి :**ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినందుకు జగన్ ప్రభుత్వం హయాంలోనే వెంకట్రామిరెడ్డి సస్పెండ్ అయ్యారని ఏపీ టీడీపీ ప్రధాన కార్య దర్శి పర్చూరి అశోక్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మంగ ళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్ రబాబు తప్పు చేశారంటూ జగన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉంద న్నారు. జగన్ నిజం ఒప్పుకుంటున్నాడని, ఎం దుకంటే ఆయన చేసిన తప్పులకు జైల్లో పెట్ట కుండా చంద్రబాబు తప్పు చేశారని వ్యాఖ్యా నించారు.చంద్రబాబు ఆ తప్పు చేయడంవల్లే జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అశోక్ బాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. 2024 ఏప్రిల్ 2న ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా కాండక్ట్ రూల్స్‌ను బ్రేక్ చేసి కాకర్ల వెంక ట్రామిరెడ్డి, చల్లా చంద్రయ్యలు వైసీపీ జెండాలు పట్టుకొని కడప జిల్లాలోని



నాలుగు ఆర్టీసీ డిపోల్లో వైసీపీకి అనుకూలంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారని ఆరోపించారు. అవి నీతి, పనిపట్ల నిబద్ధత లేకపోవడం, పనిచే యకపోవడం వంటి వాటికి కాండక్ట్ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.2024 ఏప్రిల్ 2న బద్వేల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్‌కు రిపోర్ట్ పెట్టారని, దాంతో అదే రోజున 137/2024, 81/2024, 116/20 24, 166/2024 నాలుగు ఎఫ్ఐఆర్‌లు కాకర్ల వెంకట్రామిరెడ్డి, చల్లా చంద్రయ్యలపై నమోదయ్యాయని గుర్తుచేశారు.

# వైజాగ్ లో యూజర్ ఛార్జీలపై వైసీపీ ఫైర్.. వాకర్లనూ వదలరా..

**వైజాగ్:** వైజాగ్ లో ప్రభుత్వ ఆస్తుల్ని ప్రైవేటీకరిస్తూ, ప్రజలపై యూజర్ చార్జీల భారం వేయడంపై వైఎస్సార్సీపీ మండిపడుతోంది. గ్రేటర్ పరి ధిలోని రోడ్లు, పార్కులు, స్టేడియాలు, కళ్యాణ మండపాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే చర్యలు ప్రజల్లో ఆందోళనకు దారితీస్తున్నాయని ఆరోపించింది. నగరంలో ఐదు స్టేడియాలు, పార్కులు, దాదాపు 50 కళ్యాణ మండపాలు 99 ఏళ్ల దీర్ఘకాలిక లీజు పద్ధతిలో ప్రైవేట్ సం స్థలకు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధ మవుతున్నాయని వైసీపీ తెలిపింది. ఈ నిర్ణయం వల్ల ప్రజా ఆస్తులు





ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది.స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం వంటి సౌకర్యాల అభివృద్ధికి గతంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, ప్రస్తుతం ప్రజలపై యూజర్ ఛార్జీలు వేయడం వివాదస్పదంగా మారింది. ముఖ్యంగా వాకింగ్ వంటి సాధారణ ఆరోగ్య కార్యకలాపాలకే ఫీజులు విధించడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇకపై స్టేడియాల్లో నడకకు వచ్చే వారికి రూ.720 ప్రవేశానికి రుసుము చెల్లించాల్సి రావడం, సాధారణ ప్రజలపై అదనపు భారం మోపే చర్యగా మారిందని వైసీపీ తెలిపింది.గతంలో వైసీపీ హయాంలో అభివృద్ధి చేసిన ప్రజా సౌకర్యాలను ఇప్పుడు ప్రైవేటుకు అప్పగించడాన్ని పార్టీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనిపై ఇవాళ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆధ్వర్యంలో నగరంలో ఆందోళన నిర్వహించిన నేతలు.. ప్రభుత్వం తమ నిర్ణయాల్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థల నుంచి అప్పులు తీసుకుని ప్రజల కోసం నిర్మించిన ఈ సౌకర్యాలపై ఇప్పుడు ఛార్జీలు విధించడం న్యాయసమ్మతమేనా అని కేకే రాజు ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ విధానాలపై పునరాలోచన చేయడం, ప్రజా ప్రయోజనాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని పౌర సమాజం, వివిధ వర్గాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి.

# "నాన్నా వద్దు.. ప్లీజ్".. మోహన్ కాదు మృత్యువు

**తిరుపతి:**ఆ ఇల్లు ఎప్పుడూ కలకలలాడుతూ ఉండేది. భర్త సిమెంట్ షాపు యజమాని, భార్య టైలరింగ్ షాప్ ఓనర్, ఇద్దరు చిన్నారులు చదువుల్లో ముందుండేవారు. కానీ, బుధవారం మధ్యాహ్నం ఆ ఇంటి గడప దాటిన మృత్యువు, కొన్ని గంటల వ్యవధిలోనే ఆ కుటుంబాన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టేస్తుందని ఎవరూ ఊహించలేదు. ఒకే కుటుంబంలో ఐదుగురి మృతి.. దీని వెనుక ఉన్న మిస్టరీ ఇప్పుడు పోలీసులను సైతం వేధిస్తోంది.
తిరుపతి జిల్లా నారాయణవనం మండలంలో వెంకటకృష్ణపాలెం చాకలి వీధిలో ఉండే మోహన్, మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్లాడు. షాపులో ఉన్న బావ బాలకృష్ణ



ఎంతసేపు చూసినా మోహన్ తిరిగి రాలేదు. అనుమానం వచ్చి ఇంటికి వెళ్లి చూసిన బాలకృష్ణకు అక్కడ కనిపించిన దృశ్యం గుండెల్ని పిండేసింది. మోహన్ తల్లి చంద్రకళ, భార్య హరిత విగతజీవులుగా పడి ఉన్నారు. తన చేతులతోనే, తన సొంత మనుషుల మెడకు చున్నీ బిగించి ప్రాణాలు తీసిన మోహన్, అప్పటికే అక్కడి నుంచి మాయమ య్యాడు. సాయంత్రం 4:00 గంటలుహత్యలు చేసిన కాసేపటికే మోహన్ ఒక పకడ్బందీ ప్లాన్ వేశాడు. పిల్లలు చదువుకునే స్కూలుకు వెళ్లి, "మామగారు చనిపోయారు" అని అబద్ధం చెప్పి 9వ తరగతి చదువుతున్న కొడుకును, 7వ తరగతి చదువుతున్న కూతురిని బైక్‌పై ఎక్కించుకున్నాడు. ఊరంతా గాలిస్తున్న పోలీసుల కళ్లు గప్పి, ఆ ఇద్దరు పసిపిల్లలతో కలిసి గంటల తరబడి రోడ్లపై తిరుగుతూనే ఉన్నాడు. ఆ చిన్నారులకు అప్పటికి తెలీదు.. తమ ఇంట్లో అమ్మా, నానమ్మ శవాలై పడి ఉన్నారని, తమని తీసుకెళ్తున్న తండ్రే వారిని ఆగింది.

# వేసవి సెలవుల ప్రారంభం వేళ బిగ్ అలర్ట్, తాజా ఆదేశాలు..

**అమరావతి :**వేసవి సెలవులు వచ్చేసాయి. ఈ రోజుతో ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి కానుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రేపు (శుక్రవారం) నుంచి వేసవి సెలవులు ప్రారంభం కాను న్నా యి. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయి. 12న బడులు తెరుచుకుంటాయి. ఈలోగా టీచర్ల బదిలీలు జరుగు తాయి. అనంతరం టీచర్లకు మారిన సిలబస్‌పై జూన్ మొదటి వారంలో శిక్షణ ఇస్తారు. ఇదే సమయంలో అన్ని విద్యా సంస్థలకు వేసవి సెలవుల వేళ ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ బడులకు రేపట్నుంచి (శుక్రవారం) వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు తెలం గాణ, ఏపీలోని పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వనున్నట్లు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. తిరిగి జూన్ 12న పాఠశాలలు తెరుచుకోనున్నాయి. అదే రోజు నుంచి 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. కడమిక్ కేలండర్ ప్రకారం ఈ ఏడాది వేసవి సెలవులను ప్రకటించింది. ఈ క్రమంలో విద్యార్థుల భద్రతపై విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. పది ఫలితాల పైన తుది కసరత్తు జరుగుతోంది. మే తొలి వారంలో పది ఫలితాలు వెల్లడి కానున్నాయి. అదే విధంగా వేసవి సెలవుల ప్రారంభం వేళ ప్రభుత్వం జిల్లాల విద్యా శాఖ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసింది. జూన్ 1 నుంచి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ తరగతులు రాష్ట్ర వ్యాప్తంగా మొదలవుతాయి.ఏపీ ప్రభుత్వం తృజా మార్గదర్శకాలుఇక.. పాఠశాలలకు జూన్ 12 నుంచి తిరిగి తరగతులు ప్రారంభం కానున్నాయి. కాగా.. ఈ సారి వేసవి సెలవుల్లో విద్యార్థుల దినచర్యపై విద్యాశాఖ





అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సముద్రం, నదులు, సరస్సులు, చెరువులు, కుంటల వద్దకు విద్యా ర్థులు స్నానానికి వెళ్లనివ్వవద్దని అధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వేసవి తాపం ఎక్కువగా ఉన్నందున, బయట ఆడుకునే సమయంలో విద్యార్థులు ఎక్కువగా నీళ్లు తాగేలా చూడాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే మధ్యాహ్నం వేళల్లో బయ టకు వెళ్లకుండా జాగ్రత్తలు చేస్తున్నారు.

# కాకినాడ లింగంపల్లి, విశాఖ-చర్లపల్లి రైళ్ల రద్దు ఈ తేదీల్లో..

**అమరావతి :**దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ-దువ్వాడ సెక్షన్లో రైల్వే ట్రాక్ మరమ్మత్తులు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. వీటి కారణంగా తెలుగు రాష్ట్రాల పరిధిలో తిరిగే పలు రైళ్లు రద్దు చేశారు. వివిధ తేదీల్లో రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు కాకినాడ, విశాఖ, చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్ల మధ్య ప్రయాణించే వారు తప్పకుండా ఈ మార్పును గమనించి తమ ప్రయాణాలు ప్లాన్ చేసుకోవాలని కోరుతున్నారు.కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లికి ప్రతీ రోజూ ప్రయాణించే ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 12775ను మే 1, 2. 4 తేదీల్లో రద్దు చేశారు. అలాగే లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్ కు ప్రయాణించే ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 12776ను మే 2, 3, 5 తేదీల్లో రద్దు చేశారు.



వీటితో పాటు విశాఖపట్నం-చర్లపల్లి ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 18527ను మే1న రద్దు చేశారు. అలాగే చర్లపల్లి-విశాఖ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 18528ను మే 2వ తేదీన రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.అలాగే షాలిమార్-చర్లపల్లి ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 08045ను మే1న రద్దు చేశారు. దీంతో పాటు చర్లపల్లి-షాలిమార్ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ ప్రకటించారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## శబరిమల కేసు.. జస్టిస్ నాగరత్న కీలక వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** శబరిమలలో మహిళలకు ప్రవేశంపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 9 మంది సభ్యుల ధర్మాసనం ఎదుట సుదీర్ఘ వాదనలు నడిచాయి. విచారణ సందర్భంగా జస్టిస్ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. 'వాట్సాప్ యూనివర్సిటీ'పై సెటైర్లు వేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26ల మధ్య సమతుల్యత ఉండాలని సీనియర్ అడ్వకేట్ నీరజ్ కిషన్ కౌల్ వాదించారు. ఏ మూల నుంచైనా, ఏ విశ్వవిద్యాలయం నుంచైనా వచ్చే జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని ఆహ్వానించాలని అన్నారు. దీనిపై జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కానీ.. వాట్సాప్ యూనివర్సిటీ నుంచి మాత్రం కాదు' అంటూ చమత్కరించారు. తప్పుడు సమాచారం ప్రబలుతున్న ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా సమాచారాన్ని కోర్టులు పరిగణనలోకి తీసుకోకూడదనే అర్థంలో జస్టిస్ నాగరత్న ఈ వ్యాఖ్యలు చేశారు. సామాజిక సంస్కరణల పేరుతో మతపరమైన ప్రాథమిక హక్కులను కాలరాయలేరని న్యాయవాది కౌల్ వాదించారు. 'రాజ్యాంగ నైతికత' అనేది అస్పష్టమైన పదమని, మత విశ్వాసాలను దీనితో కొలవలేమని దావూదీ బోహ్రా వర్గం న్యాయవాది అన్నారు. జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. మత పరమైన హక్కులు ఎప్పుడూ నైతికత, ప్రజారోగ్యం, శాంతిభద్రతలకు లోబడే ఉంటాయని గుర్తుచేశారు.

# అప్పుడే పుట్టిన చిన్నారిని చంపేసిన తల్లి.. విషయం తెలిస్తే కన్నీళ్లు ఆగవు..

**బెంగళూరు:** కర్ణాటకలో హృదయ విదారక ఘటన వెలుగు చూసింది. అప్పుడే పుట్టిన బిడ్డను కన్న తల్లే చంపేయడం తీవ్ర కలకలం రేపింది. ఓ వ్యక్తితో శారీరక సంబంధం పెట్టుకున్న యువతి ఈ దారుణానికి పాల్పడింది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఓ అగ్రగామి సంస్థలో ఈ ఘటన జరగడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై కేసు నమోదు చేసి యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దేవనహళ్లిలోని ప్రపంచ ప్రఖ్యాత



కంపెనీలో రేణుక అనే 19 ఏళ్ల యువతి కొన్నాళ్లుగా పని చేస్తోంది. ఆమె విధుల్లో ఉండగా బుధవారం నాడు విపరీతంగా కడుపు నొప్పి వచ్చింది. దీంతో బాత్ రూమ్‌కి వెళ్లింది. అక్కడే ఓ బిడ్డకు జన్మనిచ్చింది. విషయం బయటకు తెలియకుండా ఉండేందుకు సదరు యువతి.. ఆ చిన్నారిని అక్కడే చంపేసింది. గొంతు కోసి మరీ హత్య చేసి సంచిలో పడేసింది. అనంతరం కంగారు పడుతూ అక్కడి నుంచి బయటకు వచ్చేసింది. ఆ తర్వాత బాత్ రూమ్‌కి వెళ్లిన మరో మహిళ.. రక్తం, సంచిలో చిన్నారి మృతదేహం ఉండటాన్ని గుర్తించింది. విషయం సంస్థ అధికారులకి చేరవేసింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. చిన్నారి మృతదేహాన్ని పరిశీలించారు. యువతిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమెను విచారించగా.. తనకు ఇంకా వివాహం కాలేదని, ఓ వ్యక్తితో సంబంధం పెట్టుకోవడం వల్ల గర్భవతి అయినట్లు తెలిపింది. అందుకే పుట్టిన వెంటనే చిన్నారిని చంపేసినట్లు వెల్లడించింది. ఆమె చెప్పిన విషయం అక్కడున్న వారిని షాక్‌కు గురి చేసింది.

# ఏప్రిల్‌లోనే 40 డిగ్రీలు.. ముంచుకొస్తున్న ముప్పు! జోస్యం నిజమవుతోందా

**న్యూఢిల్లీ :** బల్గేరియాకు చెందిన ప్రసిద్ధ అంధురాలు, భవిష్యవాణి చెప్పడంలో దిట్ట అయిన బాబా వంగా చేసిన అంచనాలు ప్రపంచవ్యాప్తంగా ఎప్పుడూ చర్చనీయాంశంగానే ఉంటాయి. ఆమె గతంలో చెప్పిన 9/11 దాడులు, సునామీ వంటి ఘటనలు నిజం కావడంతో ఆమె మాటలకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. తాజాగా 2026 సంవత్సరానికి సంబంధించి ఆమె చేసిన ఓ అంచనా ఇప్పుడు భారత్‌తో సహా ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. రాబోయే కాలంలో ప్రకృతి ప్రకోపం ఏ స్థాయిలో ఉండబోతుందో బాబా వంగా తన జోస్యంలో వివరించారు. ప్రచండమైన ఎండలు ఉక్కిరిబిక్కిరి చేసే ఉక్కపోతబాబా వంగా అంచనా ప్రకారం..



2026లో ఎండలు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత తీవ్రంగా ఉండబోతున్నాయి. వడగాల్పులు, సూర్యుని ప్రచండమైన వేడి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఎంతలా అంటే.. మనం ఇంట్లో వాడుకునే ఏసీలు, కూలర్లు కూడా ఆ వేడి నుంచి, ఉక్కపోత నుంచి ఉపశమనాన్ని కలిగించలేవని బాబా వంగా పేర్కొన్నారు. విపరీతమైన దాహం, గొంతు ఎండిపోయే పరిస్థితులు ఎదురవుతాయని.. కేవలం నీడలో ఉన్నా సరే వేడి సెగలు తగిలి ప్రజలు అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. నిజమవుతున్న అంచనాలు? ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే బాబా వంగా మాటలు నిజమవుతున్నాయా? అనే అనుమానం కలుగుతోంది. ఏప్రిల్ నెలలోనే ఢిల్లీతో సహా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేశాయి. రాబోయే రోజుల్లో 'హీట్ వేవ్' పరిస్థితులు మరింత దారుణంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు కూడా చెబుతున్నారు. వాతావరణ మార్పుల వల్ల భూమిపై ఉష్ణోగ్రత పెరిగి, ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని ఆమె ఏళ్ల క్రితమే అంచనా వేశారు. భానుడి ప్రతాపం వల్ల పగటిపూట కర్ఫ్యూ వాతావరణం నెలకొనే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. నీటి ఎద్దడి, రుతుపవనాల ప్రభావంకేవలం ఎండలే కాకుండా 2026లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడవచ్చని బాబా వంగా జోస్యం చెప్పారు. రుతుపవనాల ప్రభావం తగ్గి వర్షాలు చాలా తక్కువగా కురుస్తాయని, దీనివల్ల జల సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఆమె వివరించారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడం, నదులు ఎండిపోవడం వంటి పరిణామాలు వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంటార్కిటికాలోని భారీ గ్లేసియర్లు వేగంగా కరగడం హెచ్చరిస్తున్నారు.

# ఐదేళ్ల తర్వాత.. చైనీయులకు భారత్ పర్యాటక వీసాలు

**న్యూఢిల్లీ:** చైనీయులకు పర్యాటక వీసాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయం తీసుకుంది. గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటన తర్వాత రెండు దేశాల మధ్య టూరిస్ట్ వీసా సేవలు నిలిచి పోయాయి. చైనీయులకు పర్యాటక వీసాలను పునరుద్ధరించాలని భారత్ నిర్ణయం తీసుకుంది. గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటన తర్వాత రెండు దేశాల మధ్య టూరిస్ట్ వీసా సేవలు నిలిచిపోయాయి. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య మళ్లీ స్నేహం చిగురుస్తోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది గత ఐదేళ్లుగా చైనీయులకు నిలిచిపోయిన పర్యాటక వీసాలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలు నిర్ణయించారు. ఇరు దేశాల



మధ్య 2025లో జరిగిన చర్చల తర్వాత.. సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావడానికి పలు ఆంక్షలను సడలించారు. వాటిలో భాగంగా నేరుగా విమాన సర్వీసులు పునఃప్రారంభం, కైలాస మానస సరోవర్ యాత్ర పునరుద్ధరణ వంటి నిర్ణయాలు తీసుకున్నారు తాజాగా చైనా, హాంకాంగ్ పౌరులకు పర్యాటక వీసాలను జారీ చేయడం కోసం కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది.

# ఏనుగమ్మ.. ఏనుగు.. ఓటేయడానికి వచ్చావా



**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్‌లోని ఝార్‌గ్రామ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్ జరుగుతుండగా ఓ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. పోలింగ్ కేంద్రం సమీపంలోకి ఒక ఏనుగు ప్రవేశించడంతో ఓటర్లు కొద్దిసేపు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే స్థానికులు ఇందుకు సంబంధించిన దృశ్యాలను రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో సదరు క్లిప్పింగ్స్ వైరల్ గా మారుతున్నాయి. స్థానికంగా "రావ్ లాల్" అని పిలవబడే ఈ ఏనుగు.. ప్రజలు ఓటు వేయడానికి గుమిగూడుతున్న సమయంలోనే పోలింగ్ బూత్ దగ్గరకు చేరుకుంది. అది బయట పార్క్ చేసి ఉన్న ఒక వస్తువుల వాహనం వద్దకు వెళ్లి, కొద్దిసేపు అక్కడే నిలిచి, ఎవరికీ ఎటువంటి హానీ తల పెట్టకుండానే ముందుకు కదిలింది. ఊహించని ఈ దృశ్యం ప్రజలను ఆకర్షించడంతో, పోలింగ్ కేంద్రం వద్ద కొంతసేపు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రాంతంలో ఏనుగు కదలికల సమాచారం అందుకున్న లోధాశులి పరిధి అటవీ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారు ఆ ఏనుగును సురక్షిత ప్రాంతానికి మళ్లించారు. ఈ ప్రాంతంలో ఏనుగుల కదలికలను నియంత్రించడానికి చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా అటువంటి సంఘటనలను పర్యవేక్షించడానికి 'ఐరావత్' వాహనంతో కూడిన 15 మంది సభ్యుల ప్రత్యేక బృందం, ఎలిఫెంట్ ట్రెక్కర్స్ టీమ్‌తో కూడిన త్వరిత స్పందన యూనిట్‌ను మోహరించినట్లు స్పష్టం చేశారు. మరోవైపు ఓటింగ్ వేసేందుకు ఇంకా పోలింగ్ బూత్ ల వద్దకు క్యూ కడుతున్నారు

# విజయ్ కు 20 శాతం పైగా ఓట్లొస్తే సీఎం ఎవరో చెప్పేసిన జర్నలిస్ట్ ఎన్ రామ్..

**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీకి ఈసారి జరుగుతున్న ఎన్నికలపై దేశవ్యాప్తంగా అందరి దృష్టి నెలకొంది. దీనికి కారణం అక్కడ రెండు ప్రధాన కూటములు డీఎంకే, అన్నాడీఎంకేతో పాటు విజయ్ కొత్త పార్టీ టీవీకే బరిలో ఉండటమే. సినీ పరిశ్రమకూ, రాజకీయాలకు రాష్ట్రంలో ఉన్న సంబంధాలు కూడా ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో తమిళనాడు పోలింగ్, ఫలితాలపై ఆసక్తి మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సీనియర్ జర్నలిస్ట్ ఎన్. రామ్ తమిళనాడు ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈసారి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై నటుడు-రాజకీయవేత్త విజయ్ యొక్క టీవీకే ప్రభావం



గురించి సీనియర్ జర్నలిస్ట్ ఎన్ రామ్ మాట్లాడుతూ.. "ఒకవేళ విజయ్ 20% కంటే ఎక్కువ ఓట్లు సాధిస్తే, అది ఎక్కువ సీట్లను తెచ్చిపెట్టకపోవచ్చన్నారు. కానీ ఆయన అంత సాధిస్తే, అది సాధారణం కంటే చాలా పెద్ద విజయం అవుతుందని భావిస్తున్నట్లు ఎన్. రామ్ తెలిపారు. అలాగే డీఎంకే కూటమికి దాదాపు 180 సీట్లు వస్తాయన్న సర్వే నివేదికలపై కూడా ఆయన స్పందించారు. మీరు కూటమికి దాదాపు 180 సీట్లు వస్తాయని మాటాడుతున్నారని, కానీ సాధారణ పరిస్థితుల్లో, డీఎంకే నేతృత్వంలోని కూటమికి 155, 160 సీట్లు వస్తాయని, డీఎంకేకు ఏకపక్ష మెజారిటీ వస్తుందని ఆశించవచ్చని ఎన్ రామ్ వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వారి సంస్థాగత నిర్మాణం కూడా బలంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి పనిచేసిన తీరును తాను చూశానన్నారు. దీన్ని బట్టి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయనేది నట్లయింది.

# పోలింగ్ బూత్ లోనే చితకబాదారు, పరిగెత్తించి కొట్టిన కార్యకర్తలు

**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడత పోలింగ్ అంటేనే అగ్నిపరీక్ష. ఊహించినట్టుగానే 152 నియోజకవర్గాల్లో మొదలైన ఓటింగ్ ప్రక్రియలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ముఖ్యంగా దక్షిణ దినాజ్‌పూర్ జిల్లా కుమార్‌గంజ్‌లో చోటు చేసుకున్న పరిణామాలు రాష్ట్రంలో ఎన్నికల వేడిని పతాక స్థాయికి తీసుకెళ్లాయి.

పోలింగ్ సరళిని పరిశీలించేందుకు కుమార్‌గంజ్ బీజేపీ అభ్యర్థి సుబేందు సర్కార్ ఒక కేంద్రానికి చేరుకోగా, అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన్ను చుట్టుముట్టి నినాదాలు చేశారు. వాగ్వాదం కాస్తా భౌతిక దాడిగా మారింది. ఆగ్రహంతో ఊగిపోయిన కొందరు వ్యక్తులు సుబేందు ముఖంపై పిడిగుద్దులు కురిపించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినా ఆగని దాడితో, ప్రాణాలను కాపాడుకునేందుకు అభ్యర్థి రోడ్డు వదిలి పొలాల్లోకి పరుగులు తీయాల్సి వచ్చింది. ఈ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



పోలీసుల పహారా.. ఉత్కంఠ మధ్య ఓటింగ్..అభ్యర్థిపై దాడి జరిగిన వెంటనే భద్రతా బలగాలు రంగంలోకి దిగి ఆయన్ను సురక్షిత ప్రాంతానికి తరలించాయి. అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై ఎన్నికల అధికారులు దర్యాప్తుకు ఆదేశించారు. వీడియో ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలు మినహాయిస్తే, మిగిలిన చోట్ల ఓటింగ్ ప్రశాంతంగానే సాగుతోందని అధికారులు ప్రకటించారు. అక్కడక్కడా గొడవలు జరుగుతున్నా, బెంగాలీ ఓటర్లు మాత్రం పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలివస్తున్నారు. మమత వర్సెస్ మోదీ: చావో రేవో తేల్చుకునే పోరు! నాలుగోసారి అధికారం దక్కించుకోవాలని మమతా బెనర్జీ దీక్షబూనగా, గత ఎన్నికల్లో 77 సీట్లతో సత్తా చాటిన బీజేపీ ఈసారి ఎలాగైనా 'సోనార్ బంగ్లా' నిర్మించాలని పట్టుదలతో ఉంది. మొత్తం 294 స్థానాలకు గాను తొలి విడతలోనే 152 సీట్లకు పోలింగ్ జరుగుతుండటంతో, గెలుపు గుర్రాలెవరనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి కలిగిస్తోంది.

# బెంగళూరు వరప్రదాయిని డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ మోక్షం

**బెంగళూరు:** బెంగళూరులోని సిల్క్ బోర్డ్ కారిడార్ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్రారంభమైంది. వాహనాల రాక పోకల కోసం పూరిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ఇదివరకు ఒకట్రెండ్ స్ట్రెచ్చులు మాత్రమే ప్రారంభానికి నోచుకున్నాయి. ఇప్పుడు ఫ్లైఓవర్ మొత్తంపై వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. బెంగళూరులో అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన హెచ్‌ఎస్ఆర్ లేఅవుట్- జయదేవ హాస్పిటల్ ను అనుసంధానించే ఫ్లైఓవర్ ఇది. ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్రారంభం కావడం వల్ల ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీని 80 శాతం వరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్‌లోని హెచ్‌ఎస్ఆర్ 5వ మెయిన్ నుండి జయనగర్ (రాగిగుడ్డ) వరకు వాహనాలను అనుమతించారు. అనేక సంవత్సరాల జాప్యం తర్వాత నగర ట్రాఫిక్ నెట్‌వర్క్‌లో ఒక ముఖ్యమైన ఈ మిస్సింగ్ లింక్ ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. ఈ స్ట్రెచ్..



హెచ్‌ఎస్ఆర్ లేఅవుట్, బీటీఎం లేఅవుట్, జయనగర్‌లను కలుపుతుంది. నమ్మ మెట్రో ఎల్లో లైన్ మార్గం కింద ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మితమైంది. దీనికి సంబంధించిన ర్యాంప్‌లు జంక్షన్ల వద్ద ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గిస్తాయి. అన్ని ప్రధాన జంక్షన్ల వద్ద కూడా ర్యాంప్ లు ఉండటం వల్ల ఫ్లైఓవర్ మీదికి రాకపోకలు సాగించడానికి వాహనదారులకు వెసలుబాటు కలిగింది. మొన్నటివరకు ట్రయల్ రన్ చేపట్టారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకపోవడంతో ట్రాఫిక్ కోసం దీన్ని తెరిచినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

సిల్క్ బోర్డ్-జయదేవ హాస్పిటల్ మార్గం నగరంలో అత్యంత రద్దీ ప్రాంతం. ఇక్కడ పీక్ అవర్స్‌లో భారీగా ట్రాఫిక్ స్తంభించి పోతుంటుంది. వాహనాలు ఎక్కడికక్కడ గంటల కొద్దీ ఆగిపోతుండటం సర్వసాధారణం. ఈ ఫ్లైఓవర్.. డైరెక్ట్ ట్రాఫిక్‌ను ఉపరితల రోడ్ల నుండి మళ్లించడం ద్వారా ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. పలు రద్దీ జంక్షన్ల మీదుగా ఈ ఫ్లైఓవర్ నిర్మించినందున ఎక్కడ కూడా వాహనాలకు బ్రేక్ పడదు. బొమ్మనహళ్లి, హెచ్‌ఎస్ఆర్ లేఅవుట్, మడివాళ నుండి వచ్చే వాహనాలు గ్రౌండ్ లెవెల్ జంక్షన్‌ను ఉపయోగించుకునే అవకాశం లభించింది.

ఈ ఎలివేటెడ్ రూట్ ప్రారంభం కావడం వల్ల హెచ్‌ఎస్ఆర్ లేఅవుట్, బీటీఎం లేఅవుట్, రాగిగుడ్డ ప్రాంతాల మధ్య నిరంతరాయంగా రాకపోకలు సాగించవచ్చు.

# బెంగాల్‌లో బీజేపీ సునామీ, సీఎం పీఠం మాదే



**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ తొలి విడత పోలింగ్ కేవలం ఓట్ల పండుగలా లేదు.. అది రెండు పార్టీల మధ్య చావో రేవో తేల్చుకునే యుద్ధంలా కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో హింస చెలరేగుతున్నా, కమలనాథులు మాత్రం గెలుపుపై ధీమాగా ఉన్నారు. ముఖ్యంగా బీజేపీ ఫైర్ బ్రాండ్ లాకెట్ ఛటర్జీ, ప్రతిపక్ష నేత సువేందు అధికారి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఏప్రిల్ 23, గురువారం మీడియా ముందుకు వచ్చిన లాకెట్ ఛటర్జీ, బెంగాల్ ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందో ముందే చెప్పేశారు. "రాష్ట్రంలో బీజేపీ సునామీ దూసుకుపోతోంది. ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మార్పు రానే వచ్చింది. ఈసారి బెంగాల్ గద్దపై బీజేపీ కార్యకర్తే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కుమార్‌గంజ్ అభ్యర్థిపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ.. టీఎంసీ గూండాలకు ఎన్నికల సంఘం గట్టి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. సనాతన ధర్మం ప్రమాదంలో ఉంది: సువేందు అధికారి ఇక నందిగ్రామ్ పోలింగ్ బూత్‌ల వద్ద ఉత్కంఠ రేపిన సువేందు అధికారి, ఓటు వేసిన అనంతరం అత్యంత ఘాటుగా స్పందించారు. "పరివర్తన్ (మార్పు) ఖాయం! ఈసారి గనుక బెంగాల్‌లో ప్రభుత్వం మారకపోతే.. ఇక్కడ సనాతన ధర్మం అంతమైపోతుంది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. తన ఏజెంట్‌ను అరెస్ట్ చేయడంపై మండి పడిన ఆయన, శాంతికి భంగం కలిగిస్తే ఎవరినైనా అడ్డుకుంటామని హెచ్చరించారు. నందిగ్రామ్‌లోని సున్నితమైన ప్రాంతాల్లో పర్యటిస్తున్న సువేందు అధికారిని పోలీసులు కొన్ని బూత్‌ల వద్ద అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. మమతా బెనర్జీపై భబానీపూర్ నుంచి పోటీ చేస్తున్న సువేందు, టీఎంసీ అరాచకాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

# పోటెత్తిన ఓటర్లు-రికార్డులన్నీ బద్దలు.. సీఎం పేరూ చెప్పేసిన బీజేపీ..




**పశ్చిమబెంగాల్:** దేశవ్యాప్తంగా ఎంతో ఉత్కంఠగా గమనిస్తున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం ఆరు గంటలకు ఇరు రాష్ట్రాల్లోనూ అధికారికంగా పోలింగ్ ముగిసింది. అయితే అప్పటికే పోలింగ్ బూత్ లలో క్యూల్లో నిలబడిన ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు పోటెత్తారు. మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా భారీఎత్తున తరలి వచ్చారు. దీంతో గత ఎన్నికల రికార్డులు తుడిచి పెట్టుకుపోయాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రెండింటిలోనూ గత ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతం పెరిగిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. ముఖ్యంగా ఇరు చోట్లా సాయంత్రానికల్లా పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది. ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం, తమిళనాడులో సాయంత్రం 7 గంటల వరకు 84.29 శాతం ఓటింగ్ నమోదైంది. పశ్చిమ బెంగాల్‌లో అయితే ఏకంగా 91.35 శాతం పోలింగ్ నమోదైంది. ఇంకా క్యూల్లో నిలబడిన ఓటర్లు కూడా ఓటేస్తే ఈ శాతాలు సరికొత్త ఖాయంగా కనిపిస్తోంది.

# స్టార్ హీరోయిన్‌తో కలిసి కెమెరాకు చిక్కిన క్రికెటర్





ఐపీఎల్ 2026 సీజన్లో అదరగొడుతున్న పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలోనూ వార్తల్లో నిలుస్తున్నాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో జరగబోయే తదుపరి మ్యాచ్ కోసం పంజాబ్ ఢిల్లీ చేరుకుంది. ఈ క్రమంలో ఢిల్లీ ఎయిర్పోర్టులో అర్ష్‌దీప్ సింగ్ తన గర్ల్‌ఫ్రెండ్, ప్రముఖ నటి సప్రీన్ కౌర్‌తో కలిసి కెమెరాకు చిక్కారు. వీరిద్దరూ చేతిలో చేయి వేసుకుని నడుస్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

ఢిల్లీ ఎయిర్‌పోర్టులో జట్టు సభ్యులతో కలిసి అర్ష్‌దీప్ సింగ్ కనిపించినప్పుడు ఆయన వెంట సప్రీన్ కౌర్ కూడా ఉన్నారు. అర్ష్‌దీప్ టీమ్ ట్రావెల్ కిట్‌లో ఉండగా.. సప్రీన్ వైట్ టాప్, జీన్స్ ధరించి స్టైలిష్‌గా కనిపించారు. అంతకుముందు ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా సప్రీన్ కౌర్ వాంఖడే స్టేడియం గ్యాలరీలో కనిపించి సందడి చేశారు. హిందీ, పంజాబీ మ్యూజిక్ వీడియోలు, సినిమాల ద్వారా సప్రీన్ కౌర్ ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.పంజాబ్ జట్టులో కీలక ఆటగాడిగా..మైదానంలో అర్ష్‌దీప్ సింగ్ ప్రదర్శన విషయానికొస్తే.. ముంబై ఇండియన్స్‌పై అద్భుతంగా రాణించాడు. 4 ఓవర్లలో కేవలం 22 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడిన అర్ష్‌దీప్ సింగ్ మొత్తం 6 వికెట్లు సాధించాడు. పంజాబ్ కింగ్స్ బౌలింగ్ విభాగంలో కీలకమైన డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అర్ష్‌దీప్ సింగ్ జట్టుకు వెన్నుముకగా నిలుస్తున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో అప్రతిహత విజయాలతో దూసుకుపోతోంది. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు నమోదు చేసి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వర్షం కారణంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో ఒక పాయింట్‌ను పంచుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో ఓటమి ఎరుగని ఏకైక జట్టుగా పంజాబ్ కింగ్స్ రికార్డు సృష్టించింది.శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో, రికీ పాంటింగ్ కోచింగ్‌లో పంజాబ్ కింగ్స్ ఓ బలమైన శక్తిగా ఎదిగింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాన్ష్ ఆర్య, కూపర్ కానోలీ వంటి యువ ఆటగాళ్లు నిలకడగా రాణిస్తుండటంతో జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి.

# అదిగో ఇదిగో అంటూ దాటవేత : జూఖ పుణ్యకాలం గడిచిపోద్ది

ఈ ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి అధ్వాన్నం. ఏదీ కలిసి రావట్లేదు. ఇప్పటికే ఆడిన ఆరు మ్యాచ్ లల్లో నాలుగింట్లో ఓడింది. నాలుగు పాయింట్లతో ఏడో స్థానంలో కొన సాగుతోంది. వరుసగా రెండు మ్యాచ్ లల్లో విజయాలు సాధించి గాడినపడిందనుకునే లోపే సన్ రైజర్స్ హైదరాబాద్ రూపంలో భారీ అడ్డంకి ఎదురొచ్చింది. దీన్ని అధిగమించలేక చతికలిపడిందా మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్.ఈ పరిణామాల మధ్య నేడు ముంబై ఇండియన్స్ తో మ్యాచ్ ఆడబోతోంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్. వాంఖెడే స్టేడియం దీనికి వేదిక. ఈ రెండు జట్ల పరిస్థితీ అంతంతమాత్రమే. ముంబై ఇండియన్స్ లో రోహిత్ శర్మ ఆడట్లేదు. గాయం కారణంగా తప్పుకొన్నాడు. మొన్నటి మ్యాచ్ లో కూడా అందుబాటులో లేడు. నేడు జరిగే మ్యాచ్ లోనూ అతను ఆడేది అనుమానమే. అతని స్థానంలో విల్ జాక్స్ ఆడే అవకాశం ఉంది.అటు చెన్నై సూపర్ కింగ్స్ కు కూడా ధోనీ కూడా అందుబాటులో ఉండట్లేదు. అదిగో ఇదిగో



అంటూ ప్రతి మ్యాచ్ కూ దాటవేస్తోన్నాడు. ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ యంగ్ స్టార్ బ్యాటర్ ఆయుష్ మాత్రే దూరం అయ్యాడు. చెన్నై జట్టులో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ ఇతనొక్కడే. హామ్‌స్ట్రింగ్ గాయంతో ఈ టోర్న మెంట్ నుంచి తప్పుకొన్నాడు. మొదట్లో మూడు వారాల పాటు అందుబాటులో ఉండ బోడని భావించినప్పటికీ.. అది రివర్స్ అయింది.ఎన్నో ఆశలు పెట్టుకున్న మహేంద్ర సింగ్ ధోనీ రికవరీ సైతం చాలా టైమ్ తీసుకుంటోంది. అతను ఆడటంపై అనిశ్చితి నెలకొంది. చెన్నైలో ప్రీసీజన్ సెషన్స్ లో కాలి పిక్క కండరాల గాయం కారణంగా ఈ 44 ఏళ్ల ఆటగాడు సీజన్‌లో తొలి ఆరు మ్యాచ్‌లకు దూర మయ్యాడు. ఇటీవల నెట్స్‌లో బ్యాటింగ్, వికెట్ కీపింగ్ చేస్తూ కనిపించడంతో అతని పునరాగమనంపై ఆశలు చిగురించాయి. అయినప్పటికీ ధోనీ విషయంలో సీఎస్కే ఆచితూచి వ్యవహరిస్తోంది.మ్యాచ్‌కు ముందు తుది నిర్ణయం తీసుకుంటామని బౌలింగ్ కోచ్ ఎరిక్ సిమన్స్ తెలిపారు. ధోని పూర్తి ఫిట్ నెస్ తో ఉన్నాడా లేదా అనే దానిపై అనిశ్చితి ఉందని తేల్చి చెప్పారు. ధోని కోలుకుంటున్నారని కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ధృవీకరించినా, అతని పునరాగమనంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. ధోనీ నెమ్మదిగా కోలుకు ంటున్నాడని. ఎప్పుడు ఆడతాడనేది తెలియదని పేర్కొననాడు.చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో ఇప్పటివరకు పెద్దగా రాణించింది లేదు. అంఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలు సాధించింది. పేలవమైన ఆరంభం తర్వాత కోలుకుంటున్నప్పటికీ, మాజీ కెప్టెన్ ధోని అనుభవం, నాయకత్వ లేమి జట్టుకు స్పష్టంగా కనిపిస్తోంది.

# కొంపముంచిన డకౌట్స్.. చిత్తుగా ఓడిన లక్నో సూపర్ జెయింట్స్



ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మరో ఘోర పరాజయం ఎదురైంది. బుధవారం లక్నో వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 40 పరుగుల భారీ తేడాతో చిత్తయ్యింది. లక్నోకు ఇది వరుసగా నాలుగో పరాజయం కాగా.. ఐదో ఓటమి.మరోవైపు రెండు పరాజయాల తర్వాత రాజస్థాన్ రాయల్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. రవీంద్ర జడేజా(29 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 43 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషిస్తే.. ముగ్గురు బ్యాటర్ల డకౌటవ్వడం లక్నో విజయవకాశాలను దెబ్బతీసింది.ముగ్గురు డకౌట్..160 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో లక్నో సూపర్ జెయింట్స్ 18 ఓవర్లలో 119 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. మిచెల్ మార్ష్(41 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌తో 55) హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముఖ్యంగా ఆయుష్ బదోని(0), రిషభ్ పంత్(0), ఎయిడెన్ మార్క్‌రమ్(0) డకౌట్‌గా పెవిలియన్ చేరడం లక్నో పతనాన్ని శాసించింది. మిచెల్ మార్ష్‌తో పాటు నికోలస్ పూరన్(22), హిమ్మత్ సింగ్(15) మినహా అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.అంతకుముందు రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 159 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా(29 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 43 నాటౌట్) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో మహమ్మద్ షమీ(2/30), ప్రిన్స్ యాదవ్(2/29), మోహ్‌సిన్ ఖాన్(2/17) రెండేసి వికెట్లు తీసారు.గేమ్ ఛేంజింగ్ బౌలింగ్..రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో నంద్రే బర్గర్ గేమ్ ఛేంజింగ్ బౌలింగ్ చేశాడు. లక్నో కెప్టెన్ రిషభ్ పంత్‌ను తన రెండో ఓవర్‌లోనే డకౌట్ చేసిన బర్గర్.. హాఫ్ సెంచరీతో క్రీజులో పాతుకుపోయిన మిచెల్ మార్ష్‌ను క్యాచ్ ఔట్ చేసి లక్నో ఓటమిని శాసి ంచాడు. మిచెల్ మార్ష్‌ను ఔట్ చేయకపోయి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ముఖ్యంగా లక్నో బ్యాటర్లలో ముగ్గురు బ్యాటర్లు డకౌ టవ్వ డం ఆ జట్టు ఓటమికి కారణమైంది.ఆదుకున్న జడేజా..110 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన రాజస్థాన్ రాయల్స్‌ను రవీంద్ర జడేజా ఆదుకున్నాడు. శుభమ్ దూబే(19 నాటౌట్) సాయంతో ఏడో జోడించాడు.

# శ్రీలంక బోర్డుపై కేసు వెనక్కి.. ఆర్సీబీ పేసర్ నిర్ణయానికి కారణమిదే..

ఐపీఎల్-19లో ఆడేందుకు అనుమతించని శ్రీలంక బోర్డును కోర్టుకు ఈడ్చిన పేసర్ నువాన్ తుషార మనసు మార్చుకున్నాడు. తమ దేశ బోర్డుపై పెట్టని కేసును అతడు వాపస్ తీసుకున్నాడు. ఐపీఎల్ కోసం తనకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వనుందుకు కోర్టును ఆశ్రయించిన తుషార గురువారం కేసు వెనక్కి తీసుకునట్టు ప్రకటించాడు. కొలంబో జిల్లా కోర్టు అతడి అభ్యర్థనను స్వీకరించింది. దాంతో, గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలిచిన కేసు ముగిసినట్టైంది.

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో నువాన్ తుషార రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(=జదీ)కు ఆడాల్సి ఉంది. మినీ వేలంలో రూ.1.60 కోట్లకు అతడిని కొన్న ఆర్సీబీ తమ బౌలింగ్ అస్త్రం అవుతాడని భావించింది. కానీ, అనూహ్యంగా.. ఈ స్పీడ్‌స్టర్‌కు సొంత బోర్డైన




శ్రీలంక క్రికెట్ నుంచి అనుమతి లభించలేదు. కొత్తగా ప్రవేశ పెట్టిన ఫిట్‌నెస్ టెస్టులో తుషార విఫలమయ్యాడు.ముఖ్యంగా 2 కిలోమీటర్ల పరుగులో ఈ పేసర్ తేలిపోయాడు. దాంతో, ఐపీఎల్ ఆడేందుకు అతడికి ఎన్ఓసీ లభించలేదు. తనకు ఎన్ఓసీ నిరాకరించిన బోర్డు సంగతి కోర్టులోనే తేల్చుకోవాలనుకున్నాడు తుషార. అందుకని కొలంబో జిల్లా కోర్టులో లంక బోర్డుపై కేసు వేశాడు. అయినా బోర్డు మాత్రం తాము నిర్దేశి ంచిన ఫిట్‌నెస్ ప్రమాణాలు అందుకు న్నవాళ్లకే ఎన్ఓసీ ఇచ్చామని కోర్టుకు విన్నవించింది.అయితే.. ఐపీఎల్ మొదలై నెల దగ్గరపడినందున.. కోర్టు కేసుతో లాభం లేదని తుషార భావించాడు. ఈమధ్యే సొంత బోర్డును కోర్డుకు ఈడ్చి తప్పు చేశానని భావించిన తుషార క్షమాపణలు చెప్పాడు.

గత విచారణ సమయంలో అతడు కేసు వెనక్కి తీసుకోవాలని నిర్ణయించుకున్నట్టు తన న్యాయ బృందం ద్వారా కోర్టుకు తెలియజేశాడు. కొలంబో జిల్లా కోర్టు తుషార బృందం విజ్ఞప్తిని సంతోషంగా స్వీకరించింది.

దాంతో.. లంక బోర్డుకు పెద్ద ఊరట లభించింది.

# రోహిత్ నన్ను క్షమించు.. అందుకే వరల్డ్‌కప్ జట్టులోకి తీసుకోలే

భారత కెప్టెన్‌గా రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ అందని ద్రాక్షలా మిగిలింది. మూడేళ్ల క్రితం జట్టును ఫైనల్ చేర్చినా కప్ అందించలేకపోయాడు. అయితే.. 2011లోనే హిట్‌మ్యాన్‌కు వరల్డ్ కప్ విజేతగా నిలిచే అవకాశం వచ్చింది. కానీ, ఒకే ఒక కారణంతో అతడికి అవకాశం చేజారిందని మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ అంటున్నాడు. 2011లో అతడు సూపర్ ఫామ్‌లో ఉన్నప్పటికీ వన్డే ప్రపంచకప్ స్క్వాడ్‌కు ఎంపిక చేయనందుకు తనను క్షమించాలని రోహిత్‌ను శ్రీకాంత్ అడిగాడు. తాజాగా ది వీక్ అనే పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో అప్పుడు రోహిత్‌ను పక్కన పెట్టేయడానికి గల కారణం వెల్లడించాడు.తన కెప్టెన్సీలో భారత్‌కు టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ కట్టబెట్టిన రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ మాత్రం ముద్దాడలేదు. అయితే.. మనోడికి 2011లో స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో చోటు దక్కకపోవడమే అందుకు కారణం. అవును.. ఆ ఏడాది మంచి ఫామ్‌లో ఉన్న రోహిత్‌ను సెలెక్టర్లు



మెగా టోర్నీకి తీసుకోలేదు. అందుకు బలమైన కారణమే ఉందంటున్నాడు అప్పటి సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్.

'రోహిత్ 2011 వన్డే ప్రపంచకప్ ఆడలేపోయాడు. రోహిత్‌ను ఎంపిక చేయనందుకు నేను చాలా బాధ పడ్డాను. ఇదే విషయం 2020లో అతడితో చెప్పి నన్ను క్షమించాలని అడిగాను. అయితే.. ఉద్దేశపూర్వకంగా రోహిత్‌ను 2011 ప్రపంచకప్‌లో పక్కన పెట్టలేదు. అప్పుడు జట్టులో ఎక్కువ మంది ఆల్‌రౌండర్లు ఉండాలనుకున్నాం. అందుకే అతడికి అవకాశం దక్కలేదు' అని శ్రీకాంత్ వెల్లడించాడు.ఎంఎస్ ధోనీ సారథ్యంలోని భారత జట్టు 2011లో స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌ను కొల్లగొట్టింది. ఈ మెగా టోర్నీకి ముందు రోహిత్ 1,200 రన్స్‌తో రేసులో నిలిచాడు. కానీ, రోహిత్ పేరు లేకపోవడానికి కారణం ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యం ఇవ్వడమేనని శ్రీకాంత్ తెలిపాడు.

'1983 వరల్డ్ కప్ స్క్వాడ్ మాదిరిగా ఆల్‌రౌండర్లతో నిండిన స్క్వాడ్ కావాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కాబట్టి మేము అదే వ్యూహాన్ని అనుసరించాం. మా నమ్మకం నిజ మైంది. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన యువరాజ్ బ్యాటుతో, బంతితో మెరిశాడు. సెహ్వాగ్, సచిన్, రైనా కొన్ని ఓవర్లు వేశారు. యూసుఫ్ పఠాన్ సైతం బౌలింగ్ చేశా డు. అందుకే.. రోహిత్‌ను పక్కన పెట్టాల్సి వచ్చింది' అని శ్రీకాంత్ వివరించాడు. భారత్‌కు తొలి వరల్డ్‌కప్ అందించిన కపిల్ డెవిల్స్ బృందంలోని రోజర్ బిన్నీ, కపిల్, శ్రీకాం త్, సయ్యద్ కీర్మాణీ, సునీల్ గవాస్కర్ సైతం బౌలింగ్ చేసిన పంచుకున్నాడు.

# డీలా పడ్డ ఢిల్లీ కేపిటల్స్ చేతికి బ్రహ్మాస్త్రం.. ఓటముల వేళ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో వరుస ఓటములకు గురవుతోంది టైటిల్ హాట్ ఫేవరెట్.. ఢిల్లీ కేపిటల్స్. ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్ లల్లో మూడింట్లో నెగ్గింది. ప్రస్తుతం ఆరు పాయింట్లతో టేబుల్ లో అయిదో స్థానంలో నిలిచింది. ఈ నెల 26వ తేదీన బలమైన పంజాబ్ కింగ్స్ తో తలపడబోతోంది. ఢిల్లీ దీనికి వేదిక. డబుల్ హెడ్డర్స్ లో భాగంగా శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు మ్యాచ్ జరుగనుంది.

ఈ పరిస్థితుల్లో గుడ్ న్యూస్ అందిందా జటుకు. ఇన్నాళ్లూ మ్యాచ్ లకు దూరమైన ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టుకు అందుబాటులోకి రానున్నాడు. భుజం, మోచేతి గాయాల నుంచి పూర్తిగా కోలుకున్నాడు. దీంతో అతనికి క్రికెట్ ఆస్ట్రేలియా నుంచి గ్రీన్‌సి గ్నల్ లభించింది. శుక్రవారం నాటికి అతను భారత్ కు చేరుకుంటాడు. జట్టుతో



కలుస్తాడని తెలుస్తోంది. శనివారం జరిగే మ్యాచ్ లో ఆడేది అనుమానమే. మే 1న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌కు ఆడటం దాదాపుగా ఖయమైనట్టే. అతని పునరాగమనం జట్టులో ఆశలు రేకెత్తిస్తోంది.36 ఏళ్ల మిచెల్ స్టార్క్ గాయం కారణంగా జనవరి చివరి వారం నుండి దూరంగా ఉంటోన్నాడు. బిగ్ బాష్ లో క్యాచ్ అందుకునే ప్రయత్నంలో కింద పడ్డాడు. అతని భుజం పక్కకు జారింది. మోచేతికీ గాయాలయ్యాయి. దీంతో మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. అంతకుముందు యాషెస్ సిరీస్ లో స్టార్క్ అద్భుతంగా రాణించాడు. అయిదు టెస్టుల్లో 150కి పైగా ఓవర్లు బౌలింగ్ చేసి, 20 కంటే తక్కువ సగటుతో 31 వికెట్లు పడగొట్టాడు. సిరీస్‌లో టాప్ ప్లేయర్‌గా నిలిచాడు.

సిడ్నీ సిక్సర్స్ తరఫున అయిదు బిగ్ బాష్ మ్యాచ్‌లు ఆడాడు స్టార్క్. ఫిబ్రవరిలో అతని గాయం తిరగబెట్టింది. దీంతో ఐపీఎల్ అరంగేట్రం ఆలస్యమైంది. ప్రారంభ మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. స్టార్క్ ఈ వారం భారత్‌కు రావచ్చని తెలుస్తోంది. ఢిల్లీ కేపిటల్స్ తదుపరి రెండు మ్యాచ్‌లు.. ఏప్రిల్ 25న పంజాబ్ కింగ్స్, 27న ఆర్సీబీతో జరిగే మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చు. మే 1న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడతాడని భావిస్తోన్నారు. ముఖేష్ కుమార్, లుంగి ఎన్గిడి, టీ నటరాజన్ తో కూడిన ఢిల్లీ పేస్ అటాకింగ్.. స్టార్క్ రాకతో మరింత పదునెక్కుతుంది.

# మాత్రే పోయే.. మధ్వాల్ వచ్చే.. చెన్నై పుంజుకునేనా..

పంతొమ్మిదో సీజన్ ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లో కీలక మార్పు చేసింది. మూడో స్థానంలో దంచేసిన 18 ఏళ్ల ఆయుశ్ మాత్రే గాయంతో టోర్నీకి దూరమవ్వడంతో అతడి స్థానంలో డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌ను తీసుకుంది. యువ పేసర్ ఆకాశ్ మధ్వాల్‌ను చెన్నై తమ స్క్వాడ్‌లోకి ఆహ్వానించింది. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎస్కే యాజమాన్యం వెల్లడించింది.ఐపీఎల్ 19వ సీజన్‌లో తడబడుతున్న చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో కాలి కండరాల నొప్పితో మైదానం వీడి.. జట్టుకు దూరమైన ఆయుశ్ మాత్రే స్థానాన్ని ఆకాశ్ మధ్వాల్‌తో భర్తీ చేసింది. మాత్రే సైతం గాయపడిన వేళ.. అతడి బదులు పేస్ సంచలనమైన



మధ్వాల్‌ను స్క్వాడ్‌లో చేర్చుకుంది సీఎస్కే. ఇప్పటి వరకూ ఐపీఎల్‌లో 17 మ్యాచ్‌ల అనుభవమున్న మధ్వాల్ 23 వికెట్లు పడగొట్టాడు.డెత్ ఓవర్ స్పెషలిస్ట్ అయిన ఈ స్పీడ్‌స్టర్2023 ఎలిమినేటర్‌లో 5/5తో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు.కుడి చేతి వాటం పేసరైన మధ్వాల్‌కు సీఎస్కే రూ.30 లక్షలు చెల్లించనుంది. పద్దెనిమిదో సీజన్ వేలంలో రూ.1.20 కోట్లకు ఈ కుర్ర పేసర్‌ను రాజస్థాన్ రాయల్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే.రెండే రెండు విజయాలతోసీజన్ ఆరంభానికి ముందే నాథన్ ఎల్లిస్ దూరమవ్వగా.. ఈమధ్యే సీనియర్ ఖలీల్ అహ్మద్ గాయంతో వైదొలిగాడు. దాంతో, చెన్నై బౌలింగ్ భారమంతా యువ పేసర్ అన్షుల్ కాంభోజ్ మోస్తున్నాడు. ఇప్పుడు మధ్వాల్ రాకతో గైక్వాడ్ సేన బౌలింగ్ దళం పటష్టంగా కనిపిస్తోంది. స్పిన్ యూనిట్‌లో నూర్ అహ్మద్ అద్భుతంగా రాణిస్తున్నాడు.కానీ, బ్యాటింగ్ దళం వైఫల్యం చెన్నై విజయావకాశాల్ని దెబ్బ తీస్తోంది. ఫలితంగా ఆడిన ఆరు మ్యాచుల్లో ఆ జట్టు రెండే రెండు విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడింది. గురువారం వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో చెన్నై తలపడనుంది. అట్టడుగు ఉన్న రెండు జట్లు విజయంతో ముందంజ ఉన్నాయి.

# నేనేమి చేశాను పాపం..



రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం జరిగిన లో-స్కోర్ మ్యాచ్‌లో ఓటమి.. లక్నో సూపర్ జెయింట్స్ ను విమర్శల పాలు చేస్తోంది. తొలత బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ నిర్దేశించిన 160 పరుగులను కూడా అందుకోలేకపోవడం పట్ల ఆ జట్టు ట్రోలింగ్స్ కు గురి అవుతోంది. పైగా కోట్ల రూపాయలు పెట్టిన కెప్టెన్ రిషభ్ పంత్, ఎయిడెన్ మార్క్ రమ్ డకౌట్ కావడం, మయాంక్ యాదవ్ వికెట్‌లెస్ గా మిగలడం ప్రాధాన్యతను సంతరి ంచుకుంది.160 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో.. ఎల్ఎస్జీ 18 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌట్ అయింది. పవర్‌ప్లేలోనే ఆయుష్ బదోని, రిషభ్ పంత్, ఎయిడెన్ మార్క్ రమ్ డకౌట్ కావడంతో జట్టు పరాజయానికి బాటలు వేసింది. ఈ ఓటమిపై లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చాడు. జట్టు బ్యాటింగ్ వైఖరిపై అసహనం వ్యక్తం చేశాడు. ఇది ఆ జట్టుకు వరుసగా నాలుగో ఓటమి. బౌలర్లు చేసిన కృషిని బ్యాటర్లు వృథా చేశారని, తాను కూడా ఇందుకు మినహాయింపు కాదని తేల్చి చెప్పాడు.ఈ ఓటమిని గురించి వివరించడం కష్టమని, తన వద్ద ఎటువంటి మాటల్లేవని పంత్ పేర్కొన్నాడు. బ్యాటింగ్ తమను కలవం పెడుతోందని అంగీకరించాడు. దీనికి తగిన సమాధానాలు ఏమిటనేది త్వరగా కనుగొనాల్సిన అవసరం ఉందని చెప్పాడు. ఈ ఓటమి నుంచి తప్పించుకోవడానికి తాను ఎటువంటి సాకులు చెప్పట్లేదని, నిజాయితీగా పరాజయాన్ని అంగీకరిస్తున్నానని వ్యాఖ్యానించాడు. బౌలర్లు అద్భుతంగా రాణించినా బ్యాటింగ్ లోపాలు ఉన్నాయని పేర్కొన్నాడు. తమకు ఫైర్‌పవర్ ఉన్నా ఆత్మవిశ్వాసం లేదని చెప్పాడు.రిషభ్ పంత్, ఎయిడెన్ మార్క్ రమ్, ఆయుష్ బదోని ఓటమి ఖాయమైంది.

# ముంబైకి బిగ్ బూస్ట్- సీఎస్కే మ్యాచ్ కు స్టార్ ఆల్ రౌండర్ ఎంట్రీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ భారీ అంచనాలకు బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ జట్టు వాటిని అందుకోవడంలో దారుణంగా విఫలమవుతోంది. ఇప్పటివరకూ ఆరు మ్యాచ్ లు ఆడితే నాలుగు మ్యాచ్ లు ఓడి, రెండు గెలిచింది. జట్టులో ఎంతో మంది స్టార్లు ఉన్నా అవసరానికి ఒక్కరూ పనికి రావట్లేదు. అడపాదడపా మెరుపులు తప్ప నిలకడైన ప్రదర్శన లేదు. దీంతో ముంబై ఇండియన్స్ ఇప్పుడు ఐపీఎల్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ చెన్నైతో జరిగే మ్యాచ్ కు సిద్ధమవుతున్న ముంబైకి ఓ భారీ గుడ్ న్యూస్ అందింది.ముందస్తు ఒప్పందాల కారణంగా ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ లకు దూరమైన ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ విల్



జేక్స్ ముంబై ఇండియన్స్ కు అందుబాటులోకి వచ్చాడు. అతను జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడని ముంబై ఘనంగా ప్రకటించుకుంది.

ముందస్తు ఒప్పందాలు పూర్తి చేసుకున్న విల్ జాక్స్ సీఎస్కే మ్యాచ్‌కు ముందు జట్టులో చేరాడని ముంబై ఇండియన్స్ తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా ధృవీకరించింది. ఇంగ్లాండ్‌తో అత్యంత బిజీగా ఉన్న అంతర్జాతీయ షెడ్యూల్ కారణంగా ఎక్కువ విరామం కోరడంతో, జాక్స్ ఐపీఎల్ 2026 ప్రారంభంలో జట్టులో చేరలేదు.

జేక్స్ రాకతో ముంబై జట్టుకు ఒక నాణ్యమైన బ్యాటింగ్ ఎంపిక తోడవుతుంది. అంతేకాకుండా, మ్యాచ్‌లను బట్టి ఉపయోగించుకోగల పార్ట్-టైమ్ ఆఫ్-స్పిన్ కూడా అందుబాటులో ఉంటాడు. జాక్స్ టాప్ ఆర్డర్‌లో పలు స్థానాల్లో బ్యాటింగ్ చేయగలడు. అలాగే గతంలో పవర్‌ప్లే సమయంలో దూకుడుగా ఆడే బౌలర్‌గా పనికొచ్చాడు. అతని ఆఫ్-స్పిన్, ముఖ్యంగా ఎడమచేతి వాటం బ్యాటర్లకు పరీక్షే. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు, జాక్స్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.

## నా వయస్సు మగాళ్లకే నా ప్రాధాన్యం.. ప్రియాంకా చోప్రాలా కుర్రాళ్లను ఇష్టపడను : రాఖీ సావంత్ కామెంట్స్



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్‌గా పేరున్న రాఖీ సావంత్ ఓ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకుని, విడాకులు తీసుకున్న ఆమె.. మూడో పెళ్లి గురించి మాట్లాడుతూ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రాపై సెటైర్లు వేసింది. ప్రియాంకా చోప్రా తనకంటే వయసులో చాలా చిన్నవాడైన నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకోవడాన్ని ఉద్దేశించి రాఖీ వ్యంగ్య వ్యాఖ్యలు చేసింది.నా వయస్సులో సగం వయస్సున్న కుర్రాళ్లను ఇష్టపడేందుకు తానేమీ ప్రియాంకా చోప్రాను కాదని రాఖీ సావత్ ఆమె వ్యక్తిగత జీవితం గురించి కామెంట్ చేసింది. ఆ వెంటనే ప్రియాంకా చోప్రా అందాన్ని పొగిడింది. ప్రియాంకా చోప్రా వయస్సు పెద్దగా కనిపించదని, ఆమె యువతిలా ఉంటుందని వ్యాఖ్యానించింది. చూడటానికి నిక్ జొనాస్ కంటే ప్రియాంకా చోప్రానే చిన్నదానిలా కనిపిస్తుందని పేర్కొన్నది.తన వెంట 16, 17, 18 ఏళ్ల వయస్సున్న కుర్రాళ్లు పడుతుంటారని, కానీ ఆ వయస్సు కుర్రాళ్లు తనకు నచ్చరని రాఖీ సావంత్ చెప్పింది. కుర్రాడిని బుట్టలో వేసుకొని పెళ్లి చేసుకోవడానికి నేనేమీ ప్రియాంకా చోప్రాని కాదని వ్యాఖ్యానించింది. తాను తన వయస్సు మగవాళ్లనే ఇష్టపడతానని చెప్పింది. కాగా రాఖీ సావంత్ కామెంట్స్ ఇప్పుడు దుమారం రేపుతున్నాయి.

# అల్లు అర్జున్ లోకేశ్ కనగరాజ్ '23'కు భారీ హైప్... మేలోనే షూటింగ్ ప్రారంభం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న 'రాకా' చిత్రంతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, ఆయన తదుపరి ప్రాజెక్ట్‌గా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబోతున్నారనే వార్తలు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. 'ఆా23' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై తాజాగా రచయిత రత్న కుమార్ కీలక విషయాలు వెల్లడించడం ఆసక్తిని మరింత పెంచింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మే రెండో వారంలో షూటింగ్ ప్రారంభం అయ్యే



అవకాశముందని సమాచారం. రత్న కుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా కథ గ్లోబల్ ఆడియన్స్‌ను మెప్పించే స్థాయిలో ఉంటుందని తెలిపారు.ఈ మూవీ స్టోరీ అంతర్జాతీయ ప్రేక్షకులకు కూడా నచ్చుతుంది. కేవలం నటీనటులు లేదా సెట్స్ వల్ల కాదు... కథలోనే ఆ స్థాయి ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు మూడు వారాల పాటు లోతైన చర్చలు జరిగాయని, అల్లు అర్జున్‌తో జరిగిన మీటింగ్స్ తమ టీంకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని రత్న కుమార్ వెల్లడించారు. మే రెండో వారం నుంచి పనులు మరింత వేగం అందుకుంటాయని చెప్పారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ వీడియోతోనే ఈ సినిమా ఇప్పటికే మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకుంటారనే ప్రచారం బలంగా వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ మూవీ థీమ్‌కు సంబంధించిన కంటెంట్ సోషల్ మీడియాలో ఇప్పటికే ట్రెండ్ అవుతోంది. ఒక్క థీమ్ సాంగ్‌తోనే ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షల సంఖ్యలో రీల్స్ క్రియేట్ కావడం విశేషం. అల్లు అర్జున్ – – లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆా23'పై రోజు రోజుకు అంచనాలు పెరగుతున్నాయి. గ్లోబల్ స్థాయిలో ఆకట్టుకునే కథతో వస్తున్న ఈ ప్రాజెక్ట్ టాలీవుడ్‌కు మరో మైలుం అన్నది ఆసక్తికరంగా మారింది.

## 'డార్లింగ్' రీ-రిలీజ్‌తో బాక్సాఫీస్‌కు ఊపిరి... మరోసారి ప్రూవ్ అయిన ప్రభాస్ స్టామినా

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గత కొన్నాళ్లుగా నెలకొన్న సైలెన్స్‌ను రెబెల్ స్టార్ ప్రభాస్ మరోసారి చెరిపేస్తున్నారు. భారీ సినిమాల హవాతో థియేటర్లు వెలవెలబోతున్న సమయంలో, ఇటీవల వచ్చిన చిన్న సినిమాలు కొంత ఊంటనిచ్చినా... పూర్తి స్థాయిలో ఊపు మాత్రం రాలేదు. ఈ క్రమంలో అడివి శేష్ నటించిన 'డెకాయిట్' చిత్రం మంచి ప్లానింగ్, ప్రమోషన్లతో బ్రేక్ ఈవెన్ సాధించి థియేటర్లకు కొంత ఊపిరి పోసింది. అయితే ఆ సినిమా రన్ ముగిసే సరికి మళ్లీ డల్ పరిస్థితి నెలకొం టుందనుకున్న సమయంలో... 'డార్లింగ్' రీ-రిలీజ్ రూపంలో బాక్సాఫీస్‌కు కొత్త జోష్ వచ్చింది .ప్రభాస్ కెరీర్‌లో క్లాసిక్‌గా నిలిచిన డార్లింగ్ సినిమా రీ-రిలీజ్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. కేవలం అడ్వాన్స్



బుకింగ్స్ ద్వారానే రూ. 3 కోట్లకు పైగా వసూళు రావడం విశేషం. ఇది ప్రభాస్ క్రేజ్‌కు నిదర్శనంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో థియేటర్లు హౌస్ ఫుల్ బోర్డులతో కళకళలాడుతున్నాయి. అభిమానులే కాకుండా సాధారణ ప్రేక్షకులు కూడా వింటేజ్ ప్రభాస్‌ను మళ్లీ బిగ్ స్క్రీన్‌పై చూడటానికి ఆసక్తి చూపిస్తున్నారు.
దర్శకుడు ఏ.కరుణాకరన్ తెరకెక్కించిన ఈ క్లాసిక్ లవ్ స్టోరీకి మాస్ ఆడియన్స్ నుంచి కూడా మంచి స్పందన రావడం విశేషం. ఈ వీకెండ్ వరకు 'డార్లింగ్' జోరు కొనసాగుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పెద్ద సినిమాలు లేకపోయిన సమయంలో ఈ రీ-రిలీజ్ బాక్సాఫీస్‌కు మంచి బూస్ట్ ఇచ్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవల విడుదలైన ది రాజాసాబ్ చిత్రం ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా... 'డార్లింగ్' రీ-రిలీజ్‌తో ప్రభాస్ మరోసారి తన స్టార్డమ్‌ను నిరూపిం చుకున్నట్లు కనిపిస్తోంది. మొత్తానికి సరైన కంటెంట్ లేక బాక్సాఫీస్ స్తబ్దంగా ఉన్న సమయంలో, ఒక రీ-రిలీజ్ సినిమా కూడా థియేటర్లకు జీవం పోయగలదని 'డార్లింగ్' చేసింది.

## నేను చూసినవి బయటపెడితే కాపురాలు కూలిపోతాయి ... గీతామాధురి సంచలన వ్యాఖ్యలు

తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె... తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల గాయకుడు నోయెల్ నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ...నేను ఎప్పుడో ఒక రోజు కాఫీ షాప్‌కి వెళ్లాను. ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట



అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మంది నాకు కనిపించారు" అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది.నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది .గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే.ఇక గీతామాధురి కెరీర్ విషయానికి వస్తే... ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు పాటలు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని చూసు కుంటూనే తన కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు. సాధారణంగా నవ్వుతూ, సరదాగా ఉండే గీతామాధురి... ఈసారి చేసిన వ్యాఖ్యలు మాత్రం పెద్ద చర్చకు దారి తీశాయి. పూర్తి ఇంటర్వ్యూ విడుదలైతే వచ్చే అవకాశం ఉంది.

# హిట్స్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల... వరుస ఫ్లాప్స్‌తో కెరీర్‌పై సందిగ్ధం..

కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె... ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా... ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం.రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని



సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి.తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా... సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

## గ్యాంగ్‌స్టర్‌ను హీరోలా చూపిస్తారా? 'లారెన్స్ ఆఫ్ పంజాబ్' సిరీస్‌పై కాంగ్రెస్ ఎంపీ ఆగ్రహం



ఇండియన్ మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న 'లారెన్స్ ఆఫ్ పంజాబ్' అనే డాక్యుమెంటరీ సిరీస్‌పై పంజాబ్‌లో రాజకీయ దుమారం రేగుతోంది. ఈ వెబ్ సిరీస్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, లుధియానా ఎంపీ అమరీందర్ సింగ్ రాజా పంజాబ్, హర్యానా హైకోర్టులో పిల్ దాఖలు చేసినట్లు తెలుస్తుంది. ఈ సిరీస్ నేరస్తుడిని హీరోగా చిత్రీకరిస్తోందని, ఇది పంజాబ్ యువతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజా వారింగ్ మాట్లాడుతూ.. తన ప్రాణస్నేహితుడు, ప్రముఖ గాయకుడు సిద్ధూ మూసేవాలాను బిష్ణోయ్ గ్యాంగ్ పొట్టన బెట్టుకుందని గుర్తుచేసుకున్నారు. అటువంటి ఘాతకానికి పాల్పడిన గ్యాంగ్‌స్టర్‌పై డాక్యు మెంటరీ తీయడం బాధితుల కుటుంబాలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. పంజాబ్ అంటే భగత్ సింగ్ వంటి వీరులు, రైతులు, సైనికుల పురిటిగడ్డ అని, గ్యాంగ్‌స్టర్ల అడ్డా కాదని ఆయన స్పష్టం చేశారు. నేరాలను గ్లామరైజ్ చేస్తూ రూపొందించిన ఇటువంటి కంటెంట్ సమాజానికి ప్రమాదకరమని, ఏప్రిల్ 27న జీ5 (వవ5) ఓటీటీలో విడుదల కానున్న ఈ సిరీస్‌ను వెంటనే అడ్డుకోవాలని ఆయన కోరారు. మరోవైపు, ఈ సిరీస్ పట్ల పంజాబ్ పోలీసులు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తూ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు.

## 'గవర్నర్'గా రాబోతున్న మనోజ్ బాజ్‌పేయి.. ఫస్ట్ లుక్ విడుదల




జాతీయ అవార్డు గ్రహీత, బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం గవర్నర్: ద సైలెంట్ సేవియర్ ఈ సినిమాకు చిన్మయ్ దీపక్ మాండ్లేకర్ దర్శకత్వం వహిస్తుండగా ప్రముఖ నిర్మాత విపుల్ అమృత్ లాల్ షా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. నేడు మనోజ్ బాజ్‌పేయి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ ఘనంగా విడుదల చేసింది. నేడు భారతదేశం ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా వెలుగొందుతోంది అంటే, దాని వెనుక ఒక అజ్ఞాత వీరుడు ప్రాణాలకు తెగించి చేసిన అలుపెరుగని పోరాటం. చరిత్ర పుటల్లో మరుగున పడిపోయిన ఆ అద్భుత యోధుడి గాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ తెరకెక్కిన చిత్రమే గవర్నర్: ద సైలెంట్ సేవియర్ అంటూ చిత్ర బృందం ఈ పోస్టర్‌ను పంచుకుంది.
మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటిస్తుండగా, అదా శర్మ, మధు, నోషాద్ మహమ్మద్ కుంజు, పరితోష్ సాండ్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అమిత్ త్రివేది స్వరాలు సమకూరుస్తుండగా, దిగ్గజ కవి జావేద్ అందిస్తున్నారు.

## మూడేళ్లుగా ఒక్క చిత్రం విడుదల చేయని సాయి ధరమ్ తేజ్.. 'సంబరాల ఏటి గట్టు'తో భారీ ప్లాన్



మెగా హీరో సాయి ధరమ్ తేజ్ 'విరూపాక్ష' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సుదీర్ఘ విరామం తీసుకున్న విషయం తెలిసిందే. బైక్ ప్రమాదం అనంతరం పూర్తిగా కోలుకోవడానికి, శారీరకంగా మళ్లీ ఫిట్ అవ్వడానికి తేజ్ కొంత కాలం సినిమాలకు దూరంగా ఉన్నాడు. ఇప్పుడు ఆ గ్యాప్‌కు ముగింపు పలుకుతూ బాక్సాఫీస్ వద్ద మళ్లీ తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న సంబరాల ఏటి గట్టు చిత్ర షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. దాదాపు ఏడాది కాలంగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమాకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు. కథ, పాత్ర, ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రతి అంశంలోనూ తేజ్ కష్టపడుతున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి.ఈ చిత్రం విడుదల తర్వాతే తన తదుపరి ప్రాజెక్టులను ప్రారంభించాలని తేజ్ ప్లాన్ చేస్తున్నాడు. దీంతో ఈ సినిమా ఆయన కెరీర్‌లో కీలక మలుపు కావొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక అభిమానులను మరింత ఉత్సాహపరిచే విషయం ఏంటంటే... తేజ్ చేతిలో ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయి. దర్శకుడు సుజీత్‌తో పాటు సందీప్‌తో కూడా కొత్త సినిమాలు చేయనున్నట్లు సమాచారం. వీటితో పాటు మరో రెండు ప్రాజెక్టులు కూడా చర్చల దశలో ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. 'సంబరాల ఏటి గట్టు' విడుదలైన వెంటనే ఈ కొత్త సినిమాలపై అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశముంది. దీని ద్వారా తేజ్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించే ప్లాన్‌లో ఉన్నట్టు స్పష్టమవుతోంది.మూడేళ్లుగా తన కొత్త సినిమాల కోసం గుడ్ న్యూస్ చెప్పినట్టే.

## కుబేరుడితో రావణుడి యుద్ధం.. 'రామాయణం'లో నితీష్ తివారీ మాస్టర్ ప్లాన్



బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బడ్జెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఎఖీశ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ ముందుకు రానుంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla,
Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567